
RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 278 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శుక్రవారం 17, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఆది మహోత్సవ్‌ను ప్రారంభించిన ప్రధాని



న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(ప్రజా మంటలు): ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో మెగా నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ 'ఆది మహోత్సవ్'ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించారు. ఆది మహోత్సవ్'లో గిరిజనుల వారసత్వాన్ని ఒకే వేదికపై 200 స్టాళ్లలో ప్రదర్శిస్తున్నారు. సుమారు 1000 మంది గిరిజన కళా కారులు ఈ మహోత్సవంలో పాల్గొంటున్నారు. 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్స రంగా జరుపుకుంటున్నందున చేనేత, కుండలు, హస్తకళలు, ఆభరణాలు వంటి సాధారణ ఆకర్షణలతో పాటు, గిరిజనులు పండించే ప్రత్యేక అన్నాన్ని ప్రదర్శిస్తు న్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16 నుంచి 27 వరకు ఆది మహోత్సవ్ జరగనుంది.

# ప్రజల నాడి తెలిసిన రాజకీయ వైద్యుడు

- ప్రత్యామ్నాయ రాజకీయాలకు దిక్సూచి
- కేంద్రంలో అధికారం దక్కితే సమర్థ పాలన
- బిఆర్ఎస్‌ను ఆదరించేందుకు ఇదే సమయం
- కెసిఆర్ జాతీయ రాజకీయాలతో మార్పు

హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు): ప్రజలనాడి పట్టకుండా రాజకీయాలు చేస్తే ఫెయిల్ అవుతారు. ఇది బాగా ఎరిగిన వారు సక్సెస్ అవుతారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన సందర్భంలో ఆయన విజయానికి ఇదే కారణం. ఎపిలో కూడా జగన్ ప్రజలనాడి తెలుసుకుని ..చంద్రబాబు వ్యతిరేకాంశాలతో పాదయాత్రలో ప్రజలకు నమ్మకం కలిగించారు. అందుకే అక్కడ అధికారంలోకి వచ్చారు. మోడీ కూడా సరిగ్గా ఇదే పాయింట్‌తో గుజరాత్ నుంచి ఢిల్లీలో వాలారు. కానీ ప్రజాసంక్షేమంలో మాత్రం వెనకబడ్డారు. ప్రచారంలో ఉన్న వాడి... పాలనలో కనిపించడం లేదు. ప్రజల నాడిని పట్టి..వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగడం.. రాజకీయాల కోసం ఎత్తులు పై ఎత్తులు వేయడం కెసిఆర్‌కు మాత్రమే తెలిసిన విద్య. జాతీయ రాజకీయాల్లో ఆయన ఉండి వుంటే ఈ పాటికి వేరుగా ఉండేది. నిజానికి బిజెపిలో కెసిఆర్ ఉంటే మోడీకన్నా బలమైన నేతగా ఉండేవారు. ఈ విషయంలో దేశంలోని పలువురు నేతలు గుసగుసలే ఇందుకు నిదర్శనం కెసిఆర్‌కు దేశం మీద అవగాహన ఉంది. నదుల మీద..వాటి నడక మీదా అవగాహన ఉంది. అన్నింటికి మించి ప్రజల జీవన విధానంపై లోతైన అవగాహన ఉంది. ప్రపంచ గమనంపైనా అవగాహన ఉంది. ప్రపంచ రాజకీయాలతో పాటు, దేశ రాజకీయాలను బాగా ఔపోసన పట్టిన వ్యక్తి. దేశంలో మోడీతో పోల్చుకుంటే కెసిఆర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయగల సత్తా ఉన్న నేత. దేశంలో ఉన్న వనరులు, వాటిని ఉపయోగించుకునే తీరు కూడా బాగా తెలిసిన వాడు. తెలంగాణలో 24 గంట నిరంతర విద్యుత్‌ను ఇవ్వగలిగడంలోనే ఆయన దార్శనికతను అర్థం చేసుకోవచ్చు. నిరంతర విద్యుత్ ఉంటే చిన్న,పెద్ద పరిశ్రమల ఉత్పత్తి రంగం దెబ్బతినదని కూడా బాగా తెలుసు. అందుకే నిరంతర విద్యుత్‌ను సాకారం చేసిన నేత.. నిజానికి దేశవ్యాప్తంగా నిరంతర విద్యుత్ ఎందుకు ఇవ్వలేక పోతున్నారో ఇప్పుడు ఆలోచన చేయాలి. తెలంగాణ ఉద్యమంలో సాధించిన విజయంతో ప్రభుత్వాన్ని కూడా తను ఏర్పాటు చేస్తేనే సాధించుకున్న తెలంగాణ ఆకాంక్షలు సాకారం అవుతాయని భావించారు.

మిగతా... 2లో



## త్రిపురలో భారీగా పోలింగ్

- 11 గంటలకు 32.06 శాతానికి పైగా ఓటింగ్ నమోదు
- విజయం తమదే అన్న తిప్రమోత చీఫ్ ప్రద్యోత్ మాణిక్య దెబ్బర్మ



అగర్తల,ఫిబ్రవరి16(ప్రజామంటలు):అగర్తలా, ఫిబ్రవరి 16: త్రిపుర శాసనసభకు గురువారం జరిగిన ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదయింది. సాయంత్రం నాలుగు గంటలకు 81.11్న మంది ఓటు వేసినట్టు అంచనా. ఆ సమయానికి మరో 50వేల మంది లైనులో నిల్చొని ఉన్నారు. అక్కడక్కడా స్వల్ప ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొన్నిచోట్ల ఓట ర్లను భయపెట్టినట్టు ఫిర్యాదులు రాగా అధికారులు వెళ్లి పరిస్థితిని చక్కదిద్దారు. ఇటీవల రాష్ట్రంలో పునరావాసం పొందిన బ్రూ జాతి శరణార్థులు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు.త్రిపురలో 60 అసెంబ్లీ స్థానాలకుజరుగుతున్న పోలింగ్‌లో ఉదయం ప్రారంభమైంది. ఉదయం 11 గంటల వరకు 32.06 శాతానికి పైగా ఓటింగ్ నమోదైందని ఎన్ని కల సంఘం గురువారం తెలిపింది. ఉదయం 9 గంటల వరకు 13.69 శాతం ఓటింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఎన్నికల సంఘం తెలిపిన తాజా పోలింగ్ శాతం... ధలైలో అత్యధికంగా 33.92 శాతం, గోమతిలో 30.57 శాతం, ఖోవైలో 30.88 శాతం, ఉత్తర త్రిపురలో 29.48 శాతం, సెపాహిజాలలో 31.72 శాతం,

మిగతా... 2లో



## నీటిపారుదల రంగంలో తెలంగాణ అద్భుతం

- దేశానికి ఆదర్శంగా ఉందన్న పంజాబ్ సిఎం
- కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించిన మాన్

సిద్దిపేట,ఫిబ్రవరి16(ప్రజామంటలు): నీటి పారుదల రంగంలో తెలంగాణ మోడల్‌గా ఉందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల విధానాన్ని పంజాబ్‌లో కూడా అమలు చేస్తామన్నారు. సిద్దిపేట జిల్లా పర్యటనలో భాగంగా మర్కుక్ పంపు హౌజ్‌ను, కొండపోచమ్మ సాగర్‌ను సీఎం భగవంత్ మాన్

మిగతా... 2లో

## పథకాలన్నింటిలో కెసిఆర్ ముద్ర

- నిరంతర శ్రమతో విజయవంతం
- పథకాలతో ప్రజలకు ఆదర్శ పాలన




హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజామంటలు): రైతులకు జీవిత బీమా పథకం అన్నది ఓ గొప్ప ఆలోచన. దానిని అమలు చేస్తే రైతులకు ఇక ఆత్మహత్యల శరణ్యం రాదు. ఇప్పటికే అనేక రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తరుణంలో ఈ పథకం గొప్ప వరంగా భావించాలి. అనేక ఆశలు, ఆశయాలతో, అమరుల త్యాగాలతో పురుడుపోసుకున్న తెలంగాణను అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నతీరు ఇప్పుడు దేశానికి దిక్సూచి అనేలా ముందుకు సాగుతున్నారు. ఆనేక కార్యక్రమాల్లో రైతాంగ సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలే విప్లవాత్మకంగా నిలుస్తున్నాయి. రైతులు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా వ్యవసాయం చేసుకుని బంగారు పంటలు పండించేలా రైతులకు సకల హంగులు సమకూరుస్తున్న తీరు దేశవ్యాప్తంగా ఆకర్షితమవుతోంది. ప్రతి రైతుకు

మిగతా... 2లో



## పాలేరు షర్మిల అడ్డా

- పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విజయమ్మ

ఖమ్మం,ఫిబ్రవరి16(ప్రజామంటలు): షర్మిలకు ఎన్ని నిర్బంధాలు పెట్టినా పాదయాత్ర కొనసాగిస్తుందని వైఎస్ విజయమ్మ అన్నారు. రేపటిరోజున తెలంగాణను పాలించే గుమ్మం.. ఖమ్మం అన్న ఆమె.. షర్మిల అడ్రస్ పాలేరని చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆఫీస్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన ఆమె.. వైఎస్‌కు పులివెందులలాగే షర్మిలకు పాలేరు అడ్డా అని అన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన కార్యాలయం

మిగతా... 2లో



## విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను 20వేలు చేయాలి

- బిసిల బడ్జెట్ 20వేలకోట్లకు పెంచాలి: కృష్ణయ్య

హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజామంటలు): కాలేజీ విద్యార్థులకు స్కాలర్ షిప్ లను రూ. 5500 నుండి రూ.20 వేలకు పెంచాలని రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు బడ్జెట్‌లో ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన

మిగతా... 2లో

## వారం రోజుల్లో స్పోర్ట్స్ పాలసీ

- నిఖత్ జరీన్, ఈషాసింగ్‌లకు ఉద్యోగాలు
- మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు): వారం రోజుల్లో స్పోర్ట్స్ పాలసీ ఫైనల్ అవుతుందని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెడ్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా క్రీడలకు నిధులు కేటాయిస్తున్నామన్న ఆయన.. క్రీడా ప్రాంగణాలు కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. బాక్సర్ నిక్కత్ జరీన్‌కు, షూటర్ ఈషా సింగ్ కు డీఎస్పీ ఉద్యోగం, బంజారాహిల్స్‌లో 600 గజాల స్థలం ఇస్తున్నామని ప్రకటించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్యకు కూడా హైదారాబాద్ లో 600 గజాల భూమి, డబ్బులు ఇచ్చామని చెప్పారు. మరోవైపు తనకు హైదారాబాద్ లో 600 గజాల జాగా ఇవ్వడంపై కిన్నెర మొగులయ్య ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

తమ తాత తరాల నుండి కిన్నెర వాయిద్యంను కాపాడుకుంటూ వస్తున్నామన్నారు. తమ కళను కాపాడిన ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆనందం వ్యక్తం చేశారు. అయితే మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీరుపై గువ్వల బాలరాజు అసహనం వ్యక్తం చేశారు. క్రీడాకారులు, కళాకారులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీకి తనని పిలవకపోవడాన్ని తప్పుబట్టారు. కొంతమంది క్రీడాకారులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఇళ్ల స్థలాలు ఇచ్చి, మొగులయ్యకు మాత్రం నగర శివారు ప్రాంతమైన బీఎన్ రెడ్డి కాలనీలో జాగా ఇవ్వడంపై ఆయన సీరియస్ అయ్యారు. మొగులయ్యను ఢిల్లీకి తీసుకెళ్లి అతని కళను అందరికీ పరిచయం చేసింది తానేనని గువ్వల బాలరాజు గుర్తు చేశారు. తనకు జరిగిన అవమానాన్ని సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకుని వెళతామన్నారు.




## బిజెపి నోటీసులపై రాహుల్ వివరణ

- లోక్‌సభ సెక్రటేరియట్‌కు సమాధానం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(ప్రజామంటలు): లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకునేలా రాహుల్ వివిధ చట్టాలను ఉటంకిస్తూ అనేక పేజీల్లో వివరణాత్మక సమాధానం ఇచ్చారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. సోమవారం వాయనాడ్‌లో జరిగిన సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ, సభలో చర్చ సందర్భంగా చేసిన పలు వ్యాఖ్యలను తన

మిగతా... 2లో

## ప్రజానాడి




## పనామాలో ఘోర ప్రమాదం

- లోయలో పడ్డ వలసకూలీల బస్సు
- ప్రమాదంలో 39మంది కూలీల దుర్మరణం

పనామాసిటి,ఫిబ్రవరి 16(ప్రజామంటలు): సెంట్రల్ అమెరికాలోని దేశం పనామాలో



బుధవారం అత్యంత విషాదకర సంఘటన జరిగింది. పొట్ట చేతబట్టుకుని, ఉపాధి కోసం వెళ్లిన వలస కూలీలు బస్సు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న బస్సు ఓ లోయలో పడిపోవడంతో 39 మంది ప్రాణాలు కోల్పోయారు, సుమారు 20 మంది గాయపడ్డారు. వెస్టర్న్ పనామాలో ప్రయా ణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వీరంతా కొలంబియా నుంచి డరియన్ గ్యాప్ గుండా ప్రయాణిస్తున్నట్లు అధికారులు

## కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

- కోమటిరెడ్డి తప్పేం మాట్లాడలేదు : మాణిక్ రావు ఠాక్రేతో జగ్గారెడ్డి భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) : కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పార్టీకి నష్టం జరిగేలా ఏం మాట్లాడలేదని జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన మాట్లాడింది ఒకటైతే.. మీడియాలో మరొకటి వచ్చిందని, ప్రజలకు ఇంకోలా అర్థం అయిందని అన్నారు. ఎవరు ఏం మాట్లాడినా కాంగ్రెస్ కు నష్టం జరగదని స్పష్టం చేశారు. హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వాటర్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మానిక్ రావు ఠాక్రేను కలిసిన అనంతరంఆయన మీడియాతో మాట్లాడారు. ఠాక్రేను మర్యాదపూర్వకంగా కలిశానన్న ఆయన.. రాజకీయ అంశాలపై చర్చించినట్లు చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీలను ఏ



విధంగా ఎదుర్కోవాలి, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఏం చేయాలనే దానిపై సమాలోచనలు చేశామన్నారు. ఠాక్రేతో భేటీలో పార్టీ అంతర్గత విషయాలేవీ చర్చకు రాలేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఠాక్రే అనుభవం

మిగతా... 2లో

## కొండగట్టుకు ఎందుకు ఖర్చు పెడతారు..?

- కెసిఆర్ తీరుపై మండిపడ్డ కెఎ పాల్



న్యూఢిల్లీ:,ఫిబ్రవరి16(ప్రజా మంటలు): కోర్టులు మొట్టికాయలు పెట్టినా కేసీఆర్ మారడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ రూ.600 కోట్లు ప్రజల సొమ్మును కొండగట్టు ఆలయానికి ఎందుకు ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ అజెండాను కేసీఆర్ అమలు పరుస్తున్నారని ఆరోపించారు. కూతురు కవిత అరెస్ట్‌ను తప్పించడానికేనా అని ప్రశ్నించారు. కేసీఆర్.. బీజేపీ బీ టీమ్ అని మరోసారి నిరూపించుకుంటున్నారన్నారు. అందుకే కేసీఆర్, కేటీఆర్ అరెస్ట్ కావడం లేదని విమర్శించారు. కేసీఆర్ తాను సెక్యులర్ అని చెప్పుకుంటూ చర్చిలకు, మసీదులకు ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర ఖజానాలో డబ్బుల లేవని ప్రభుత్వ భూములు అమ్మి వచ్చిన నిధులను ఒకటి, రెండు దేవాలయాలకు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. కొండగట్టు

మిగతా... 2లో

## కెసిఆర్ కారణజన్ముడన్న శ్రీనివాసగౌడ్

### దేశ్ కీ నేత కెసిఆర్ పాటను ఆవిష్కరించిన మంత్రి

హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు): కేసీఆర్ కారణజన్ముడని మంత్రి శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. హైదరాబాద్ లోని తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ రూపొందించిన దేశ్ కీ నేత కేసీఆర్ అనే పాటను శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి



కేసీఆర్ జన్మదిన వేడులకను పురస్కరించుకుని ఈ పాటను రూపొం దించారు. ఈ పాటను తన నివాసంలో ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్.. తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ ప్రతి సంవత్సరం ఉద్యమ కాలం నాటి నుంచి నేటి వరకు కూడా కేసీఆర్ జన్మదిన సందర్భంగా పాటను రూపొందించడం ఒక ఆనవాయితీగా పెట్టుకున్నాడన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ వచ్చిందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి అవుతోందని, అన్ని పరిశ్రమల మాదిరిగానే తెలుగు చలన చిత్ర పరిశ్రమ కూడా అద్భుతంగా అభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. కేవలం సినిమా వాళ్ళకే కాదు సినిమా కార్మికులకు కూడా కేసీఆర్ అండగా నిలిచారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశంసంచారు. నిత్యం సినిమా కార్మికుల మధ్య ఉంటూ సినీ పరిశ్రమ బాగు కోసం ఆలోచించే ప్రతాని రామకృష్ణ గౌడ్, దర్శకుడు సముద్ర మరోసారి కేసీఆర్ మీద పాట రూపొందించినందుకు వారిని అభినందించారు. పాటలో ఏదైతే రాశారో అది అక్షరాలా నిజమవు తుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశఆరు. దేశానికి ఒక నాయకుడు కావాలని, దేశాన్ని ముందుకు నడిపించే ఆ నాయకుడే కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశాన్ని అమ్ముకుంటూ, సర్వనాశనం చేస్తూ, ఉద్యోగాలు లేకుండా, కేవలం అధికార దాహంతో ఉన్న కేంద్రానికి బుద్ధి చెప్పడానికే కేసీఆర్ ముందడుగు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వి. సముద్ర, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురలో భారీగా పోలింగ్

మొదటి పేజీ తరువాయి..

దక్షిణ త్రిపురలో అత్యధికంగా 33.92 శాతం నమోదైంది. 33.61 శాతం, ఉనకోటి 31.85 శాతం, పశ్చిమ త్రిపుర 33.18 శాతం చొప్పున నమోదయ్యాయి. కాగా, 60 అసెంబ్లీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో 259 మంది అభ్యర్థుల భవితవ్యం ఖరారైంది. రాష్ట్రంలో ఈ సంవత్సరం 28.14 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారు, ఇందులో 14,15,233 మంది పురుషులు, 13,99,289 మంది మహిళలు మరియు 62 మంది థర్డ్ జెండర్‌కు చెందినవారు. మొత్తం 3,337 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. 7 మహిళా పోలీస్ స్టేషన్లతో ఎన్నికలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 94,815 మంది ఓటర్లు 18-19 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు కాగా, 6,21,505 మంది 22-29 మధ్య వయస్సు గలవారు. అత్యధికంగా 40-59 మధ్య వయస్సు గల ఓటర్లు 9,81,089 మంది ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా మొత్తం 259 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇదిలావుంటే త్రిపుర శాసన సభ ఎన్నికల పోలింగ్ ఓ వైపు జరుగుతుం డగానే, ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తిప్ర మోత చీఫ్ ప్రద్యోత్ మాణిక్య దెబ్బర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీకి గట్టి పోటీనిస్తున్న ఏకైక పార్టీ తమదేనని చెప్పారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత లభించకపోతే, బీజేపీ ఎమ్మెల్యేలను కొనాలనుకుంటున్నామని తెలిపారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేయడం సంచలనం సృష్టించింది. ఎన్నికల అనంతరం పొత్తులు, బేరసారాల గురించి విలేకర్లు ప్రశ్నించినపుడు ప్రద్యోత్ మాట్లాడుతూ, తమ పార్టీకి ఈ ఎన్నికల్లో 30 కన్నా తక్కువ స్థానాలు లభిస్తే, తన రాజప్రాసాదంలో కొంత భాగాన్ని అమ్మేసి, బీజేపీ ఎమ్మెల్యేల్లో 25 నుంచి 30 మందిని కొనాలని అనుకుంటున్నానని చెప్పారు. డబ్బు డబ్బేనన్నారు. మేము మాత్రమే అమ్మకానికి ఉన్నామని ఎందుకు భావించాలి? మా గురించి మాత్రమే ఎందుకు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు? బీజేపీ ఎమ్మెల్యేలను కూడా కొనవచ్చని అన్నారు. ఇదిలా వుండగా, త్రిపుర శాసన సభ ఎన్నికల పోలింగ్ గురువారం జరుగుతోంది. మొత్తం 60 స్థానాల్లో 259 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బీజేపీని గద్దె దించాలనే లక్ష్యంతో బద్ధ శత్రువులైన కాంగ్రెస్, సీపీఎం ఈ ఎన్నికల్లో కలిసికట్టుగా పోటీ చేస్తున్నాయి. బీజేపీ, ఇండిజెనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర కూటమి, తిప్ర మోత, కాంగ్రెస్-సీపీఎం మధ్య ప్రధాన పోటీ ఉంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 31 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు మార్చి 2న జరుగుతుంది.

## బిజెపి నోటీసులపై రాహుల్ వివరణ

మొదటి పేజీ తరువాయి..

ప్రసంగం నుంచి తొలగించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. పార్లమెంటు కార్యకలాపాల రికార్డుల నుంచి తొలగించిన తన ప్రతి వ్యాఖ్యల గురించి లోక్‌సభ స్పీకర్‌కు రాసిన లేఖలో సమాచారం, ఆధారాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకుడొకరు చెప్పారు. తాను మాట్లాడిన మాటలన్నీ సరైనవే అని రాహుల్ సమాధానం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ సభ్యుల నోటీసుపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లోక్‌సభ సెక్రటేరియట్‌కు వివరణాత్మక సమాధానం ఇచ్చారు. పార్లమెంట్‌లో తాను మాట్లాడిన ప్రకటన సరైందే అని ఆయన సమర్థించుకున్నారు. ఇదే విషయాన్ని సోమవారం నాటి వాయనాడ్ బహిరంగసభలో కూడా రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆయన తన సమాధాన పత్రాన్ని లోక్‌సభ సచివాలయానికి పంపించారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 7 న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా.. హిండెన్‌బర్గ్-అదానీ అంశాన్ని లేవనెత్తి ప్రధాని మోదీపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. మోదీతో అదానీ ఉన్న ఫొటోను సభలో ప్రదర్శించారు. దీనికి ఎన్‌డీఏ సభ్యులు తీవ్ర అభ్యంతరపెట్టారు. అనంతరం రాహుల్ వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు. దీనికి సంబంధించి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును కేంద్ర మంత్రి లోక్‌సభ సెక్రటేరియట్‌కు పంపించారు. దాంతో లోక్‌సభ సెక్రటేరియట్ సమాధానం కోరుతూ రాహుల్‌కు ఈ నెల 10 న నోటిసు పంపింది.

## నారసింహుడిని దర్శించుకున్న హరీష్‌రావు దంపతులు

యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర సింహ స్వామివారిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు దర్శించుకున్నారు. గురువారం మధ్యాహ్నం సతీసమేతంగా కొండపైకి చేరుకున్న మంత్రి హరీశ్ యాదాద్రీశునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# ప్రజల నాడి తెలిసిన రాజకీయ వైద్యుడు

మొదటి పేజీ తరువాయి..

ప్రజలు కూడా ఆయన వెంట నడిచారు. దేశంలో పారుతున్న నదులను కూడా ఎలా ఉపయోగించు కోవాలో కూడా బాగా తెలిసిన వ్యక్తి కెసిఆర్. అందుకు గోదావరి జలాలను ఎదురెక్కించి రిజర్వాయర్లను కట్టించిన తీరు అద్భుతం కాక మరోటి కాదు. కాళేశ్వరంతో మొదలు పెట్టి..కొండపోచమ్మ సాగర్ వరకు నీటి రాకను చూస్తే అద్భుతం అని చెప్పని వారు ఉండరు. ఒక రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయవచ్చో.. అన్నది కేవలం ఎనిమిదేళ్లలో చేసి చూపారు. కాళేశ్వరంతో పాటు అనేక ప్రాజెక్టులను కట్టడం, చెరువులను పునరుద్ద రించి గొలుసుకట్టు చెరువులకు ప్రాణం పోయడం, మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయడం,హరితహారంతో పచ్చదనాన్ని పెంచి మొక్కల పెంపక ప్రాధాన్యాన్ని వివరించారు. జిల్లాల విభజనతో పాలనను ప్రజలకు చేరువ చేశారు. అన్నింటికి మించి యాదాద్రి ఆలయాన్ని నభూతో నభవిష్యత్ అన్న రీతిలో పునరుద్దరించి..కాకతీయకళావైభవాన్ని కళ్లకు చాటారు. ఇవన్నీకూడా విప్లవాత్మక నిర్ణయాలే. ఇదే తరహాలో దేశ పగ్గాలు అందుకుంటే ఖచ్చింతంగా ఓ నాలుగైదేళ్లలో గణనీయమైన మార్పులు చూపి..ప్రజలకు ఆదర్శ నేతగా నిలిచే సత్తా కూడా కెసిఆర్‌లో ఉంది. నిజానికి కెసిఆర్ బిజెపి లాంటి పార్టీలో ఉండివుంటే మోడీకి అవకాశం వచ్చేది కాదు. మోడీది ప్రచార..పటాటోపం తప్ప మరోటి కాదు....ప్రజలకు నేరుగా అవసరమైన పనులు చేయడంలో మోడీ పెద్దగా విజయం సాధించలేదు. అందుకే రాజ్యాంగం కొత్తది రాసుకోవాలన్న కెసిఆర్ డిమాండ్ వెనక ప్రజల ఆకాంక్షలు బలంగా ఉన్నాయి. ప్రజల నాడిని పట్టిన నేతగానే కెసిఆర్ ఇలాంటి డిమాండ్ చేశారు. నిజానికి మూడేళ్ల క్రితమే మమతను కలిసినప్పుడు..ఆనాడే ఓ నిర్ణయానికి వచ్చి వుంటే ఇవాళ కెసిఆర్ నేతృత్వంలో ఓ ఫ్రంట్ బలపడేది. రాజకీయాల్లో కెసిఆర్ లాంటి నేత బహు అరుదు. పట్టుపడితే విడవకుండా పోరాడే తత్వం ఆయనకు పుట్టుకుతో వచ్చింది. అయన మాత్రమే మోడీని ఎదుర్కొని నిలవగల సత్తా ఉన్న నేత అని చెప్పొచ్చు. మోడీతో ఉన్న ముప్పును ముందే గ్రహించి కెసిఆర్ ఫెడరల్ ఫ్రంట్ ప్రతిపాదన తెచ్చారు. బీజేపీని దీటుగా ఎదుర్కొని మట్టికరిపించేందుకు ఉమ్మడిగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. అప్పట్లో కెసిఆర్ స్టాలిన్,నవీన్ పట్నాయక్, మమతా బెనర్జీ, శరద్ పవార్ తదితర నేతలను నేరుగా కలిసి ప్రత్యామ్నాయ రాజకీయాలపై చర్చకు తెరతీసారు. కానీ ఈ నేతల్లో ఎవరు కూడా మళ్లీ కెసిఆర్ ప్రతిపాదనలపై ప్రస్తావించలేదు. నిజానికి ఇప్పుడు దేశంలో ప్రజాస్వామ్యం పెద్ద ప్రమాదంలో పడింది. అందుకే తానే బిఆర్ఎస్‌ను పెట్టి జాతీయ రాజకీయాలపై దృష్టి సారించారు. రాజ్యాంగంపైనా, సమాఖ్య వ్యవస్థపైనా నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా సమైక్యంగా, సమర్థంగా పోరాడాలి. ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్న మోడీ జిఎస్టీ పేరుతో సామాన్యుల నడ్డి విరిచారు. పెట్రో ధరలు విపరీతంగా పెంచారు. ఈ క్రమంలో అందరం కలిసి దేశ ప్రజలకు విశ్వసనీయ ప్రత్యామ్నాయాన్ని అందించాలన్నది కెసిఆర్ సంకల్పం. నిజానికి ఈ విషయంలో కెసిఆర్‌ను ముందు పెట్టి సాగితే ఓ బలమైన ప్రత్యామ్నాయం కాగలదు. కెసిఆర్ మాత్రమే దేశ రాజకీయాలపై దగ్గరగా అవగాహన కలిగి ఉన్నారు. దేశం పట్ల ఆయనకు ఓ స్పష్టమైన విజన్ ఉంది. దేశంలో సమైక్య ప్రతిపక్షం ఏర్పర్చేం దుకు 2019 లోక్ సభ ఎన్నికల ముందునుంచీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ వివిధ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం వల్ల అది ఇంతవరకూ సాధ్యం కాలేదు. కెసిఆర్ ప్రయత్నాలు ఎవరూ పెద్దగా స్వాగతించలేదు. దీంతో ఆయన కూడా వెనక్కి తగ్గారు. కాని ప్రస్తుతం దేశంలో విశ్వసనీయ ప్రత్యామ్నాయం ఏర్పడేందుకు సమయం ఆసన్నమయ్యింది. గవర్నర్ల అధికారాలను దుర్వినియోగ పరచడం, సీబీఐ, ఈడీ, ఐటీ వంటి కేంద్ర సంస్థలను తమకు అనుకూలంగా వాడుకోవడం, రాష్ట్రాల నిధుల్ని తొక్కిపెట్టడం, జాతీయ అభివృద్ధి మండలి, ప్రణాళికా సంఘం వంటి సంస్థల్ని రద్దు చేయడం, బీజేపీయేతర ప్రభుత్వాల్ని పడగొట్టేందుకు వెనకాడకపోవడం,జాతీయ ఆస్తులను విశృంఖలంగా ప్రైవేటు పరం చేయడం, కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు క్షీణించడం మొదలైన వాటిని చూస్తూనే ఉన్నాం. అవకాశం వస్తే సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో నిర్ణాయక శక్తిగా మారగలరు. మోడీకన్నామెరుగైన పాలన అందించగలరని ప్రజలు భావిస్తున్నారు.

## పథకాలన్నింటిలో కెసిఆర్ ముద్ర

మొదటి పేజీ తరువాయి..

రూ.5 లక్షల జీవితబీమా పథకం అందుతోంది. వ్యవసాయరంగం అభివృద్ధి కోసం రైతుబంధు పథకం ప్రారంభించి ఎకరానికి పదివేలు పెట్టుబడి సాయం అందించడంతోపాటు ,రైతుబీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. తెలంగాణలో రైతులకు, ప్రజలకు నమ్మకం భరోసా కల్పించడంలో సీఎం కేసీఆర్ విజయం సాధించారనే చెప్పాలి. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలను ఆకర్షిస్తున్నాయని నేతలు పదేపదే అంటున్నారు. కేసీఆర్ తీసుకున్న ప్రతి పథకం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నదని, త్వరలోనే జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు ఇవే మ్యానిఫెస్టోలు కానున్నాయని తెలిపారు. కరువులేని రాష్ట్రంగా మార్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన జిల్లాల పునర్విభజన, పింఛన్లు-జీవనభృతి, మైనారిటీ సంక్షేమం, మౌలికవసతుల కల్పన, రైతుబంధు, రైతుబీమా, ప్రాజెక్టుల నిర్మాణం, విద్యావైద్యంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారంలో ఉన్నవే. ఇకపోతే మంచినీటికోసం మిషన్ భగీరథ, సాగునీటి కోసం మిషన్ కాకతీయ, 24 గంటల విద్యుత్ సౌకర్యం వంటివి విజయవంతంగా అమలు జరుగుతన్నాయి. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, వికలాంగులు ఇలా అందరికీ పింఛన్ అందిస్తున్న తీరు కూడా ఆసరాగా నిలిచింది. గతంలో నిరంతర కోతలు తప్ప విద్యుత్ ఉండేది కాదు. ఇప్పుడు ఎక్కడా కోతలు అన్న పదానికి తావు లేకుండా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఇక మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల అధ్యయనం కోసం ఇక్కడికి వివిధ రాష్ట్రాల అధికారులు వస్తున్నారంటే అవి ఎంతగా ప్రాచుర్యం పొందాయో చెప్పకరలేదు. సుపరిపాలన దిశగా సుస్థిర పాలన అందించటం క్లిష్టమైనదే కాకుండా కష్టసాధ్యమైనది కూడా. రాష్ట్ర ఏర్పాటుకు పోరాడడం ఒక ఎత్తయితే, సుస్థిరాభివృద్ధికి సుపరిపాలన ఎంతో అవసరం. ఆ దిశగా వేస్తున్న అడుగులు సహజంగానే ఇతరులకు పెద్దగా కనిపించకపోవచ్చు. అవి అడుగులే కాదనే వారు ఉంటారు.కానీ కెసిఆర్ మాత్రం ఒక్క అడుగే వేల కిలోమీటర్ల ప్రయాణానికి పునాది అంటారు. అందుకే తాను నమ్ముకున్న బాటలో సాగడానికి ఆయన విమర్శలను పక్కన పెట్టారు.

## నీటిపారుదల రంగంలో తెలంగాణ అద్భుతం

మొదటి పేజీ తరువాయి..

పరిశీలించారు. తెలంగాణలోని అన్ని వనరులు పంజాబ్‌లోనూ ఉన్నాయ న్నారు. అక్కడ కూడా సాంకేతికను ఉపయోగించు



కుంటున్నామని చెప్పారు. తెలంగాణలో కాల్వల ద్వారా పంటలు పండించడం పై హర్షం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో బావులు, బోర్లతోనే పంటలు ఎక్కువగా పండుతాయన్నారు. పంజాబ్‌లోనూ కాల్వలను నిర్మించి వ్యవసాయానికి సాగునీరు అందిస్తామన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని సీఎం భగవంత్ మాన్ తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి అన్నదాతలు ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నాలు కూడా నిర్వహించారని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. అయినా 80 శాతం మంది వ్యవసాయమే చేస్తున్నారని...రైతుల సమస్యలు తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్ సిద్దిపేట జిల్లాలో పర్యటించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మ సాగర్‌ను పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. కాళేశ్వరం నుంచి 618 మీటర్ల ఎత్తులో కొండపోచమ్మ సాగర్ ఉన్నదని, 15 టీఎంసీల సామర్థ్యంతో ఈ రిజర్వాయర్‌ను ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. ఇది 2,85,280 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని వివరించారు. అనంతరం కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్‌ను, తొగుటలోని మల్లన్నసాగర్ ప్రాజెక్టును సీఎం భగవంత్‌సింగ్ మాన్ సందర్శిం చారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి గురించి తెలుసు కున్న ఆయన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌తోపాటు గజ్వేల్ పాండవుల చెరువు, నర్సన్నపేట చెక్‌డ్యామ్‌లను పరిశీలిస్తున్నారు. అనంతరం హైదరాబాద్‌కి తిరిగి పయనమవుతారు.

## బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఓ రాజకీయ ఉన్మాది

### -రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంచలన వ్యాఖ్యలు...

జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు): బండి సంజయ్ ఓ రాజకీయ ఉన్మాది, ఆయన తీరు రాజకీయ వ్యవస్థకే కళంకం అంటూ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఎప్పుడు ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించని ప్రభుత్వాలను వెనిక్కినెట్టి, కేసీఆర్ నిధులు కేటాయిస్తే ఇప్పుడు కొండగట్టు పుణ్యక్షేత్రం అభివృద్ధిని బిజేపి వ్యతిరేకిస్తుందా అని ఈశ్వర్ ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం తరపున మీరే అభివృద్ధి చేయదలచుకున్నారా, బండి సంజయ్ నీకు దమ్ముంటే కొండగట్టుకు రా, ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగింది తేల్చుకుందామని మంత్రి సవసలు విసిరారు. సిఎం కేసీఆర్ కొండగట్టు అభివృద్ధికి 600 కోట్లు కేటాయిస్తే అది జీర్ణించుకోలేని బిజేపి నాయకులు, బండి సంజయ్ కేసీఆర్ బంధువుల భూ దందా కోసమే కొండగట్టు అభివృద్ధి చేస్తున్నారని ఆరోపించడం సిగ్గుచేటని మంత్రి అన్నారు. దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేసే మీకు, దమ్ముంటే కొండగట్టుకు రావాలని సవాల్ విసిరారు.బండి సంజయ్



హనుమాన్ భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడాడని, వారికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

దేశంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందని, అభివృద్ధి మీరే చేయండి లేదా చేసిన ఆరోపణలకు క్షమాపణ చెప్పండని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ డా.చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచదృష్టి ఆకర్శించేలా మానేరు రివర్ ఫ్రంట్

### బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) : యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ఆధునిక హంగులతో మానేరు ఫ్రంట్‌ను నిర్మిస్తున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మానేరు వంతెనపై రూ.6.5కోట్లతో ఏర్పాటు చేయనున్న డైనమిక్ లైటింగ్ సిస్టమ్ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వంతెనెకు హంగులు తీసుకువచ్చేందుకు డైనమిక్ లైటింగ్ సిస్టమ్ పనులను ప్రారంభించుకోనున్నట్లు పేర్కొన్నారు. అల్గునూర్ వంతెనపై నిలబడి చూసినా స్పష్టంగా కనిపించేలా జర్మన్ టెక్నాలజీతో మానేరు వంతెనకు ఇరువైపులా రెండు చొప్పున నాలుగు టీవీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పలు పారిశ్రామిక రంగాల దృష్టిని సైతం ఆకర్షించడంతో హోటల్ మొదలగు వాటి ఏర్పాటు పలువురు ముందుకువస్తున్నారని తెలిపారు. మానేరు వెంతన నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యిందని, ఉపాధికి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అప్పర్, లోయర్ ప్రామినెడ్ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వాటర్ ఫౌంటెన్‌లు ప్రపంచవ్యాప్తంగా మూడు దేశాల్లో మాత్రమే ఉన్నాయన్నారు. చైనా, సౌత్ కొరియాలోని సియోల్ తర్వాత కరీంనగర్‌లోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో



ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కలెక్టర్ ఆర్వీ కర్ణన్, మేయర్ సునీల్‌రావు, డిప్యూటి మేయర్ చల్ల స్వరూపరాణి, కరీంనగర్, జిందా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఆర్డీవో ఓ ఆనంద్ కుమార్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, ఆర్అండ్‌బీ ఈఈ సాంబశివరావు, డీఈ రవీందర్, ఏఈ రాజాశేఖర్, అశోక్, కాంట్రాక్టర్ కమాలుద్దీన్ ఇతర అధికారులు కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను 20వేలు చేయాలి

మొదటి పేజీ తరువాయి..

రూ.6300 కోట్లను రూ.20వేల కోట్లకు పెంచాలన్నారు. కాలేజీ విద్యార్థులకు ఫీజులను పూర్తిగా చెల్లించాలన్న ఆయన్న... ప్రభుత్వం బీసీ వ్యతిరేక చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బీసీలకు బడ్జెట్ పెంచుతానని చెప్పారు కానీ పెంచలేదని తెలిపారు. హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను కూడా రూ.1500 నుంచి రూ.3 వేలకు.. పాఠశాల, గురుకుల విద్యార్థుల మెస్ ఛార్జీలు రూ.900 నుండి 3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాల్లో గురుకుల బీసీ గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలో 290 కాలేజీ హాస్టల్స్ ఉన్నాయని, కానీ ఒక్కదానికీ సొంత భవనం లేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ టెంపుల్ బడ్జెట్ కేటాయించడం సంతోషమే.. కానీ బీసీ హాస్టల్స్ కూడా కేటాయించాలని కోరారు. అంతకుముందు హాస్టల్ స్టూడెంట్స్ మెస్ ఛార్జీలు పెంచాలని కోరుతూ బీసీ సంఘం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ లోని బీసీ వెల్ఫేర్, మంత్రి గంగుల కమలాకర్ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడి చేశారు. వారికి మద్దతు తెలుపుతూ ఆర్ కృష్ణయ్య కూడా ముట్టడిలో పాల్గొన్నారు. ప్రభుత్వం కొన్ని భూములను హైదరాబాద్ లో వేలం పెడుతుంటే మరికొందరు కబ్జా చేస్తున్నారని కృష్ణయ్య ఆరోపించారు. మంత్రి కేటీఆర్ పురపాలక శాఖకు న్యాయం చేస్తున్నాడన్న ఆయన.. అందుకు ఆయన్ను తాను అభినంది స్తున్నానన్నారు.

## పనామాలో ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. అయితే వీరు ఏ దేశానికి చెందినవారో వెల్లడించలేదు. పనామా ప్రభుత్వం డరియన్ దాటి వచ్చే వలస కార్మికులను పనామాకు మరొకవైపునగల కోస్టారికా సరిహద్దుల్లోని ప్రత్యేక శిబిరాలకు తరలిస్తోంది. ఈ బస్సులను కేవలం వలసదారుల కోసం మాత్రమే ఏర్పాటు చేశారు. అయితే టిక్కెట్లను వలసదారులే తీసుకోవలసి ఉంటుంది. ప్రతి బస్సుకు ఇద్దరు డ్రైవర్లు ఉంటారు, నేషనల్ ఇమిగ్రేషన్ సర్వీస్ సిబ్బంది కూడా ఉంటారు. పనామా నేషనల్ ఇమిగ్రేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ..గ్వాలాకాలోని షెల్టర్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ బస్సును హైవే పైకి తీసుకురావడం కోసం ప్రయత్నిస్తుండగా, మరొక బస్సును ఢీకొట్టిందని, వెంటనే లోయలోకి పడిపోయిందని చెప్పారు. ఈ బస్సులో 66 మంది వలసదారులు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. వీరంతా లాస్ ప్లేన్స్ షెల్టర్‌కు వెళ్తున్నట్లు తెలిపారు. గాయపడిన వారిని అంబులెన్సులలో డేవిడ్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

పనామా అధ్యక్షుడు లౌరెంటినో కోర్టిజో ఇచ్చిన ట్వీట్‌లో, పనామాకు, ఈ ప్రాంతానికి ఇది విచారకర వార్త అని ఆవేదన వ్యక్తం చేశారు. పనామా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, వలసదారులు ప్రమాదానికి గురైన సంఘటనల్లో ఓ దశాబ్దంలో ఇది అత్యంత దయనీయమైనది. పనామా గుండా అమెరికాకు వలసవెళ్లేవారి సంఖ్య ఇటీవల పెరుగుతోంది. ప్రమాదకరమైన అటవీ ప్రాంతం నుంచి వీరు ప్రయాణిస్తుంటారు. గత ఏడాది, అంతకు ముందు సంవత్సరం కన్నా రెట్టింపు సంఖ్యలో, 2,50,000 మంది ఈ అటవీ మార్గంలో అమెరికాకు వలస వెళ్లారు. వీరిలో అత్యధికులు వెనెజులాకు చెందినవారు. జనవరిలో 24 వేల మంది వలసదారులు ఈ అడవి గుండా వలస వెళ్లారు. వీరిలో అత్యధికులు హైతీ, ఈక్వెడార్‌లకు చెందినవారు.

## కొండగట్టుకు ఎందుకు ఖర్చు పెడతారు..?

మొదటి పేజీ తరువాయి..

ఆలయానికి నిధులు ఇవ్వడాన్ని కోర్టులో ఛాలెంజ్ చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సెక్యులర్ ప్రజలు ఈ విషయంపై కేసీఆర్‌ను ప్రశ్నించాలన్నారు. డబ్బుల కోసం కమ్యూనిస్టులు కేసీఆర్ దగ్గరకే కాదు ఎక్కడికైనా వెళతారని అన్నారు. ఏప్రిల్ 14న తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవానికి ఒప్పుకున్నారు కాబట్టి రేపు తెలంగాణ ప్రజలు కలెక్టరేట్‌లను ముట్టడించవద్దని పాల్ విజ్ఞప్తి చేశారు. తాను నిజమైన హిందువును అని.. హిందువుగానే చనిపోతాను.. కానీ ఏసుక్రీస్తును ఫాలో అవుతాను అంటూ కేఏపాల్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ కాంగ్రెస్‌కు ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణలో 70 సీట్లు సాధించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ బలం, బలహీనతను ఠాక్రేకు వివరించానన్న ఆయన... చాలా మంది సీనియర్ లు పాదయాత్ర షెడ్యూల్ ఇచ్చారని, తన రూట్ మ్యాప్ ను కూడా త్వరలోనే ప్రకటిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల వాతవారణం ఉందన్నారు.

## పాలేరు షర్మిల అడ్డా

మొదటి పేజీ తరువాయి..

తాత్కాలికమేనన్న విజయమ్మ జులై 8న కొత్త ఆఫీసు, ఇంటిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన తీరును గుర్తుచేసుకున్నారు. అలాంటి మాట తప్పని నాయకుడి బి÷-డ్డైన షర్మిల కూడా చెప్పిన మాట నిలబెట్టుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రగతి భవన్? ముట్టడికి వెళ్తున్న సమయంలో కారులో కూర్చున్న షర్మిల ఆడబిడ్డ అని కూడా చూడకుండా క్రేన్‌లో తీసుకెళ్లి, అరెస్టు చేశారని విజయమ్మ వాపోయారు. షర్మిల 7 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తుందంటే అది ప్రజల కోసమేనని అన్నారు.

# తవుటు రామచంద్రంకు జాతీయ సేవారత్న అవార్డు ప్రధానం

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, ఫ్రీలాన్స్ జర్నలిస్టు, తవుటు రామచంద్రం కు అంజలి మీడియా ఫౌండేషన్, మరియు అంజలి ఓటిటి ఆధ్వర్యంలో జాతీయ సేవారత్న అవార్డు



ప్రధానం చేశారు. కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో బుధవారం రాత్రి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. వివిధ సమస్యలను ప్రభుత్వం, మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి సలుపుతున్న ఆధ్యాత్మిక సేవా తత్పరుడు, తవుటు రామచంద్రం ను, అవార్డు ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. రాంచంద్రమును పలువురు ప్రముఖులు ప్రశంసించారు. తనకు అవార్డు రావడానికి, సహకరించిన మీడియా మిత్రులకు తవుటు రామచంద్రం కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మేడిపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్





హరి చరణ్ రావు, సర్పంచ్ సంపత్, మండల నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు,జాతర ఏర్పాట్ల పై సమన్వయ సమావేశం

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ధర్మపురిలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర ఏర్పాట్ల పై సమన్వయ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ షేక్ యస్మిన్ భాషా. జాతరలో పాల్గొనే భక్తుల





సౌకర్యాలు, ప్రజాప్రతినిధులతో మరియు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల వారితో సమావేశం జరిగింది. ఈ సమావేశంలోజిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మందమకరం, జిల్లా ఎస్పీ భాస్కర్, ఆర్డీఓ మాధురి, డిఎస్పి ప్రకాష్, ఎమ్మార్వో వెంకటేష్, ఆలయ ఇఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మల్లాపూర్ మండల రేగుంట గ్రామానికి చెందిన గుగ్గిల్ల శివ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక నివేదిత వృద్ధాశ్రమంలో అరటి పండ్లు పంపిణీ చేసారు. పాల్గొన్న దండికె వెంకటేష్, వంశి, తదితరులు

# సమాచార కమీషన్‌లో 15 పిర్యాదులపై విచారణ

- జిల్లా కలెక్టరేట్ ప్రజా సమాచార అధికారి గైర్హాజరు
- డిపివో సిబ్బందిని పంపి చేతులు దులుపుకొన్న కలెక్టరేట్ అధికారులు
- ఆగ్రహించిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్
- మూడు రోజుల్లోనే సమాచారం అందజేయాలని ఆదేశాలు జారీ

**బుగ్గారం ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం విషయంలో 16 ఫిర్యాదులపై కేసులు నమోదు చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ గురువారం 15 పిర్యాదు లపై విచారణ చేపట్టింది. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రజాసమాచార అధికారి ఇట్టి విచారణకు గైర్హాజరయ్యారు. బలవంతంగా జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి మహిళా సిబ్బంది అయిన లలితను పంపించి కలెక్టరేట్ అధికారులు చేతులు దులుపుకొన్నారు. పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి చేసిన ఇట్టి ఫిర్యాదులపై కోరిన సమాచారం ఇవ్వకుండానే విచారణకు కూడా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి అధికారులు హాజరు కాకపోవడం పట్ల సమాచార కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల్లోగా పిర్యాదు దారునికి కోరిన పూర్తి సమాచారం అందించి, మాకు కూడా ప్రతులు పంపాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తగు జరిమానా కూడా విధించాల్సి ఉంటుందని కమీషనర్ హెచ్చరించారు. తాను చేసిన 16 పిర్యాదులలో నేడు 15 పిర్యాదు లపై విచారణ జరిగిందని, మరో పిర్యాదు పై కూడా త్వరలో విచారణ జరుగనుందని కమీషన్ కార్యాలయ సిబ్బంది తెలిపినట్లు పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి వివరించారు. గతంలో ఇదే సమాచార కమీషన్ జారీ చేసిన మూడు ఆర్డర్లకు సంబంధించిన పూర్తి సమాచారం కూడా నేటికీ ఇవ్వలేదని జిల్లా పంచాయతీ అధికారులపై చుక్క గంగారెడ్డి మరోసారి తెలంగాణ




రాష్ట్ర సమాచార కమీషన్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఏది ఏమైనా బుగ్గారం గ్రామపంచాయతీ లో జరిగిన భారీ నిధులు దుర్వినియోగం అధికారుల పాలిట శాపమై నిలిచింది. రాజకీయ నేతల ప్రోత్బలంతో పాటు అధికారుల అండ దండలతోనే బుగ్గారం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగిందని చుక్క గంగారెడ్డి ఆరోపించారు.

# కార్యకర్తలకు అండగా బి.ఆర్.ఎస్. పార్టీ

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 12 వ వార్డుకు చెందిన నక్క శ్రీధర్, 6వ వార్డు కి చెందిన పరుచూరి మాలాద్రి ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించగా బి.ఆర్.ఎస్. పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల విలువగల చెక్కులను వారి ఇంటికి స్వయంగా వెళ్లి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పట్టణంలో ఇప్పటి వరకు 20 మందికి ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగింది అని అన్నారు. పార్టీ సభ్యత్వం కలిగిన బి.ఆర్.ఎస్. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే టీఆర్ ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, ఇటు ప్రభుత్వం సైతం రైతులకు రైతుభీమా ద్వారా భరోసా కల్పిస్తోందని అన్నారు. కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ ఒక బి.ఆర్.ఎస్. పార్టీ అని,రాష్ట్రం లో 60 లక్షల పైచిలుకు మంది తెరాస సభ్యత్వం తీసుకున్నారని, బలమైన కార్యకర్తలు గల పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని అన్నారు. కార్యకర్తల భీమా కోసం దాదాపు 11 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లిస్తున్న పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కార్మిక గుర్తింపు కార్డ్ ఉండి ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల వరకు చెల్లిస్తున్న ప్రభుత్వమని అన్నారు. గాంధీ నగర్ లో చాలా మంది యువకులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు అని,గాంధీ నగర్ నుండి చల్ గల్ వరకు 17 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు అయిందని పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి అని అన్నారు. పట్టణంలో డివైడర్ లు, పార్కులు, రోడ్ల వెడల్పు, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసుకున్నాం అని అన్నారు. చింతకుంటను మినీ టాంక్ బండ్ గా చేసి అభివృద్ధి చేసుకున్నాం అని అన్నారు. జిఎస్టి ద్వారా అత్యధిక పన్నులు చెల్లిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అయిన రావాల్సిన



నిధులను కేంద్రం ఇవ్వఖడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్ కోలగాని ప్రేమలత సత్యం, నాయకులు రంగు గోపాల్, నక్క గంగాధర్, రాచర్ల విజయ్, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, ఉప్పరి రెడ్డి, లవంగ రాజేందర్, పవన్, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

- సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

**ధర్మపురి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలో మాత్రమే అమలవుతున్నాయని ఆ పథకాలు దేశానికి ఆదర్శం అవుతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మానవీయ కోణంలో చేపట్టిన కార్యక్రమాల్లో గొప్ప పథకం కళ్యాణలక్ష్మి, అని ఆ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. ధర్మపురి క్షేత్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 116 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం చే మంజూరైన 5 కోట్ల 91 లక్షల రూ విలువ గల కళ్యాణలక్ష్మీ, సీఎం అర్ ఎఫ్ చెక్కులను గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... గొప్ప పథకాల అమలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. పేదింట్లో ఆడపిల్ల పెండ్లికి ఆసమయంలో ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి కళ్యాణ లక్ష్మీ పథకం చేపట్టి 7వ సంవత్సరం కావస్తుందని దీనిద్వారా ఇప్పటికే 12 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరిందని తెలిపారు. అలాగే ఆర్థిక స్థోమత లేక అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడిన కుటుంబాలను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగ పడు తుందని పేర్కొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ



చిట్టిబాబు, జెడ్పీటీసీలు అరుణ రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, మార్కెట్ ఛైర్మన్ రాజేశ్ కుమార్, తహశీల్దార్ వెంకటేశ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్‌కు జాతీయ సేవారత్న అవార్డు

**కరీంనగర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అంజలి మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానం సందర్భంగా జగిత్యాల జిల్లా



కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, సీనియర్ రిపోర్టర్ కటుకం గణేష్ కు బుధవారం కరీంనగర్ లో నిర్వహించిన జాతీయ సేవారత్న అవార్డు ను మాజీ మంత్రివర్యులు, మంథని నియోజకవర్గం శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు జగిత్యాల జిల్లాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా రక్తదాన ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ ఇప్పటివరకు 4050 మంది కి రక్తదాతలతో రక్తదానం చేయించి అనేక మందికి ప్రాణదాతగా నిలిచి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలు అవార్డులు అందుకున్న సందర్భంగా జాతీయ సేవరత్న అవార్డుకు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేస్తూ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న కటుకం గణేష్ కు బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మార్గదర్శి యూత్ నాయకులు లవంగ సాగర్, యువజన సంఘ నాయకులు సనావుద్దిన్, జాలా వినోద్, ఆనంద్, నాగరాజు, క్యాతం సృజన్, మహమ్మద్ అలీ, బాణాల శ్రీధర్, రాజశేఖర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




## వెంకట్రావుపేటలో ప్రజా గోస- బిజెపి భరోసా కార్నర్ మీటింగ్

**భీమారం ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో ప్రజా గోస- బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా బిజెపి కిసాన్



మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ దశరథరెడ్డి, మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, మకిలి ఇజ్రాయెల్, ఎస్ ఎన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జ్, బూత్ అధ్యక్షులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భావి భారత దేశ దిక్సూచి సిఎం కేసిఆర్

### ఫిబ్రవరి 17 జన్మదినం

### రావి ఆకు మీద వేసి కేసిఆర్ చిత్రం

**చిగురుమామిడి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** భావి భారత దేశ దిక్సూచి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖరరావు 69వ జన్మదిన వేడుకలు.... కారణజన్ముడు,





తెలంగాణ ఉద్యమ రథసారధి, బంగారు తెలంగాణ నిర్మాత, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. సీఎం కేసీఆర్ (ఫిబ్రవరి 17) తో 69వ వసంతంలోకి అడుగుపెట్టారు. వారు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిషలు పోరాటం చేసిన యోధుడు సీఎం కేసీఆర్ వారికి కళారూపంతో లీఫ్ ఆర్టిస్ట్ చిత్రం వేసి కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు.

## ధర్మపురి యువజన కాంగ్రెస్ నియమకాలు

**ధర్మపురి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజకర్గ స్థాయి అసెంబ్లీ జనరల్ సెక్రటరీలుగా సర్ద సాయికిరణ్, బాదినేని వెంకటేష్, గుండేటి సందీప్ రెడ్డి, పత్తిపాక శ్రీధర్, నంది తిరుపతి, కస్తూరి మల్లేష్



లను, అసెంబ్లీ సెక్రటరిలుగా ఎం.డి సజిద్, బిసవేని హరీష్, ఉరుముట్ల అనిల్, జలిగమ నరేష్, బుట్టి సాగర్ లను యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింహ రాజు ప్రసాద్ నియమించినట్లు తెలిపారు.



జగిత్యాల పట్టణ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే కళ్యాణ మహోత్సవానికి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని ఆహ్వానించి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు.

## కంప్యూటర్ లాబ్ ను ప్రారంభించిన జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే రమేష్ బాబు

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** బీమారం మండలం ఈదుల లింగంపేట్ గ్రామంలో నూతన సీసీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ, జెడ్పీ నిధులతో జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు తరగతి గదులను







నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు. జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్. అనంతరం పోసిడెక్స్ సహకారంతో కంప్యూటర్ లాబ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, సర్పంచ్ వెంకటేశం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఎస్ఎంసి ఛైర్మన్ బ్రహ్మానందం, ఎంఈఓ, ఎంఆర్ఓ, ఉపాధ్యాయులు,సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిన జెండా..బిగించిన పిడికిలి!

కెసిఆర్ అన్న మూడక్షరాలు తెలంగాణ గతిని మార్చాయి. ఎత్తిన జెండా... బిగించిన పిడికిలి అన్నది కెసిఆర్‌కు బలాన్ని ఇచ్చాయి. సాహసాలు చేయడానికి, పోరాటాలకు బలమైన శరీరం కాదని, బలమైన వ్యూహం చాలు.. బక్కమనిషైనా బ్రహ్మాండాన్ని బద్దలు కొట్టొచ్చని కెసిఆర్ నిరూపించారు. ఇదే స్ఫూర్తితో దేశ రాజకీయ ప్రక్షాళనకు కూడా దిగారు. కెసిఆర్‌కు మంచి వాగ్ధాటి, సమస్యలపై అవగాహన, పోరాట పటిమ అన్నది జాతీయ రాజకీయాల్లో కూడా పనికి వచ్చే అంశాలు. ఆయనకున్న భాషా పాండిత్యం కూడా జాతీయ రాజకీయాల్లో రాటుదేలాలా చేస్తుందనడంలో సందేహం లేదు. సమకాలీన రాజకీయాల్లో కెసిఆర్‌ను మించిన నేత లేదనడంలో అతిశయోక్తి కాదేమో. తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దుతున్న క్రమంలో దేశ నాయకత్వం అందితే అంతకు పదింతలు దేశానికి సేవ చేసే సత్తా ఉన్న నేత కెసిఆర్ అనడంలో సందేహం లేదు. అందుకు తెలంగాణలో కనిపిస్తున్న అభివృద్ధే సాక్ష్యం. తెలంగాణ ఏర్పడి అప్పుడే 9 ఏళ్లు కావస్తున్నాయి. తెలంగాణ ఏర్పడడం..దానికి సారధిగా ఉద్యమనేతే ఉండడం అన్నది కలసివచ్చింది. సమస్యలు తెలిసిన వారికే పరిష్కారం చూపే అవకాశం ఉంటుంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వందకు వందశాతం.. నెరవేర్చాలన్న లక్ష్యంతో రంగంలోకి దిగిన కెసిఆర్ అనేకానేక విప్లవాత్మక నిర్ణయాలు.. కార్యక్రమాలతో తెలంగాణ దశ,దిశలను మార్చారు. మిణుకు మిణుమంటూ ఉన్న తెలంగాణ ఉద్యమా ఆకాంక్షను దివిటీలా మార్చుకుని ముందుకు సాగిన ధీరుడిగా కెసిఆర్ నిలిచాడు. తెలంగాణ ఉద్యమమంటే కేవలం పదవుల కోసం లేదా.. బ్లాక్‌మెయిల్ చేసి పదవులు కొట్టేసేందుకే అన్న ఆరోపణలను తిప్పికొట్టి అసలు సిసలు తెలంగాణ ఉద్యమాన్ని నిలబెట్టిన ఘనత కూడా కెసిఆర్‌దే. ఆనాడు చెన్నారెడ్డి, చిన్నారెడ్డి, ఇంద్రారెడ్డి ఇలా ఎందరో తెలంగాణ ఉద్యామాన్ని నెత్తికెత్తుకున్నా గమ్యాన్ని ముద్దాడ కుండానే కాడిని వదిలేసి పారిపో యారు. అందుకే తెలంగాణ నినాదాం ఎవరు ఎత్తుకున్నా విమర్శలే తప్ప సానుకూలత లేని కాలమది. చంద్రబాబు కొలువులో డిప్యూటి స్పీకర్‌గా ఉంటూ ..పదవిని తృణ ప్రాయంగా విసిరి అవతల పారేసి వచ్చి..ఎత్తిన జెండాను దించకుండా గమ్యాన్ని ముద్దాడిని మహాయోధుడుగా కెసిఆర్ చరిత్ర చిరస్థాయిగా నిలిచి పోతుంది. ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమించే స్థాయికి తెలంగాణ ఉద్యామనికి రూపకల్పన చేసి.. విమర్శలనే రాళ్లను పునాదులుగా చేసుకుని తెలంగాణ పోరుగడ్డపై విప్లవశంఖం ఊదినచరిత్ర కెసిఆర్‌కే సొంతం. తెలంగాణను ఉన్నతికి చేర్చేలా చేసింది. ఒక్క నిరంతర విద్యుత్ చాలు..కెసిఆర్ ఎంతటి దూరదృష్టితో ఉన్నారో తెలుసు కోవడానికి. విద్యుత్ అన్నది మొత్తం తెలంగాణ అభివృద్ధిని మార్చేసింది. పరిశ్రమల వాళ్లు కంటినిండా నిద్రపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలోనూ.. సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు



తీసుకుని పోవడంలోనూ ...దానిని దేశంలోనే ముందు వరసలో నిలబెట్టడం లోనూ టీఆర్ఎస్ దాని అధినేత కెసిఆర్ పోషించిన పాత్ర అన్నది ఓ చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయింది. నిజానికి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించిన సమయంలో ఆయన ఎన్నో రాత్రులు... పగళ్లు..ఎందరో మేధావులు.. మరెందరో ఆశాజీవులను కలిసి చేసిన చర్చలు... వ్యూహాలు అనేకానేకం. ఆయనతో కలసి తిరిగిన వారికి మాత్రమే ఆయన ఎంతగా తపస్సు చేశారో ..ఎంత తపన పడ్డారో తెలుస్తుంది. తెలంగాణ వస్తుందంటావా అన్న ప్రశ్నను వేస్తూ.. దానికి సమాధానాలు వింటూ.. చేసిన అనేకానేక చర్చలు.. మేధోమథనం తరవాత..తెలంగాణ వస్తుంది..వచ్చి తీరుతుందన్న ధృఢసంకల్పం తో బయలు దేరిన మహానాయకుడు కెసిఆర్. చీలికలు పేలికలుగా.. ఉన్న తెలంగాణ ఉద్యమ దీప్తిని కొనసాగిస్తున్న వారిని ఓ తాడులా పేని..దానినే ఛర్నాకోలాగా మార్చి, చేసిన యుద్ధమే తెలంగాణ ఆవిర్భావం. ఎన్నెన్నో దారుల్లో చీలికలుగా ఉన్న తెలంగాణ నినాద ఉద్యమాలను ఏకం చేసి ముందుకు తీసుకుని వెళ్లడంలో చూపిన దార్శనికతనే ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఉపయోగిం చబోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముమ్మాటికీ రైతుపక్షపాతిగా వ్యవహరిస్తున్నది. ప్రజల్లో ఎలాంటి అపోహలకు తావులేని విధంగా కుండబద్దలు కొట్టినట్లు తమ వైఖరిని చెప్పడమే కాదు..చేసి చూపుతున్న నేతగా కెసిఆర్ నిలిచారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. రైతుల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంగా చెప్పడమే కాదు అందుకు అనుగుణంగా అనేకానేక కార్యక్రమాలను తీసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది తప్పక చేస్తుందని నమ్మిక కల్పించారు. రాబోయే రోజుల్లో తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రజలకు, పారిశ్రామికవేత్తలు, రైతులకు విద్యుత్ రంగంలో ఎలాంటి బాధలు రానీయమని ఇచ్చిన హామీని నిలబెట్టారు. ఇండ్ల పథకంలో అక్రమాలు లేకుండా పకడ్బందీ విధానాన్ని అనుసరించి పేదలంతా ఆత్మ గౌరవంగా బతికేలా డబుల్ ఇళ్ల పథకాన్ని దేశంలో తెలంగాణలో మాత్రమే ఇస్తున్న ఘనత కూడా కెసిఆర్‌దే. కేంద ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ కన్నా మన ఆరోగ్యశ్రీ పథకమే అద్భుతమని నిరూపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను ప్రజలు ఆమోదించారు. హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో ముందుకు తీసుకుని వెళుతున్నారు. కేంద్రం అండ లేకున్నా అద్భుత ప్రగతి సాధిస్తున్నారు.

ఇప్పుడు బిఆర్ఎస్ విషయంలోనూ అదే ధృఢచిత్తంతో ఉన్నారు. దేశంలో రాజకీయ విజయం సాధిస్తామన్న ధీమాతో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ అనే రెండు పథకాలు దేశానికి ఇప్పుడు ఆదర్శంగా నిలిచాయి. ప్రాజెక్టుల ను రీ డిజైన్ చేసి..గోదావరిని ఎగువ ప్రాంతాలకు తరలించే బృహత్తర కాళేశ్వరం ప్రాజెక్టుతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపారు. ఇక కేంద్రం సాయం గురించి ఎప్పుడూ రచ్చే. కేంద్ర పన్నుల వాటాల్లో రావాల్సిన డెవల్యూషన్ ఫండ్స్ వాటా తప్ప అదనంగా ఒక్క రూపాయి రాలేదని పదేపదే చెబుతూనే ఉన్నారు. దేశంలో వనరులు ఉన్నా ఉపయోగించుకోలేని దౌర్భాగ్యంలో ఉన్నాం. ఇవన్నీ సాకారం కావాలంటే దక్షత ఉన్న నాయకుడు రావాలి. అది కెసిఆర్ అన్న నినాదం ఇప్పుడు మార్మోగుతోంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## భక్తి శ్రద్ధలు

పూర్వం మగధ దేశంలో రామాపూరం అనే గ్రామంలో విష్ణు సేనుడు అనే ఒక రైతు వుండేవాడు.ఆ గ్రామానికి రెండు క్రోసుల దూరంలో వున్న తన పొలంలో స్వయంగా వ్యవసాయం చేసుకొని జీవిస్తుండేవాడు. విష్ణుసేనుడు స్వతహాగా సాత్వికమైన స్వభావం కలవాడు. ఎవ్వరితోనూ గొడవలకు పోకుండా అందరితోనూ మంచిగా వుంటూ లేనివారికి చేతనైనంతగా సహాయం చేస్తుండేవాడు.తన నాలుగు ఎకరాల పొలంలో వరిని పండించుకుంటూ, పంట ద్వారా వచ్చే ఆదాయంతో తన కుటుంబాన్ని పోషించుకుంటూ ఎంతో సంతృప్తిగా జీవనం నడుపుతున్నాడు.

విష్ణుసేనుడు శివ భక్తుడు. వేకువజామునే లేచి, కాలకృత్యాలు తీర్చుకొని ఆవు పాలతో నిత్యం శివునికి అభిషేకం చెస్తే గాని పచ్చి గంగైనా



ముట్టేవాడు కాదు.ఆ తర్వాత అల్పాహారం చేసి, భోజనానికి గాను భార్య ఇచ్చిన రొట్టెల మూటను తీసుకొని పొలానికి వెళ్ళేవాడు.తిరిగి సాయంత్రం పొలం పనులన్నీ పూర్తయ్యాక , శుభ్రంగా స్నానం చేసి, మంచి బట్టలు వేసుకొని ఆ గ్రామ శివార్లలో వున్న శివాలయానికి వెళ్ళేవాడు. సరిగ్గా ఆ సమయానికి శివునికి ఆరతి కార్యక్రమం జరిగేది.ఆ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా వీక్షించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి తిరిగి ఇంటికి వచ్చేవాడు విష్ణుసేనుడు . సూర్యుడైన తన గతి తప్పుతాడేమోగాని విష్ణుసేనుడు మాత్రం ఏ రోజూ శివాలయానికి వెళ్ళడం మానేవాడు కాదు.

ఒకరోజు అనుకోకుండా పొలం పనులలో ఆలస్యం అయ్యింది. శివాలయంలో ఆరతి కార్యక్రమాన్ని చూడలేనేమోనన్న ఆదుర్దాతో ఆదరాబాదరాగా విష్ణుసేనుడు స్నానది కార్యక్రమాలను ముగించుకొని వేగంగా పరుగు లాంటి నడకతో శివాలయం చేరుకున్నాడు.అతని దురదృష్టం కొద్దీ ఆరతి కార్యక్రమం అప్పటికే ముగిసింది. దేవాలయాన్ని మూసివేసే పనిలో వున్నాడు పుజారి.అతనిని చూసిన వెంటనే " అయ్యా పూజారి గారు! ఆరతి కార్యక్రమం పుర్తయిపోయిందా ?" అని ఆదుర్దాగా అడిగాడు విష్ణుసేనుడు

అందుకు పూజారి విసుగ్గా " భలేవాడివయ్యా ! అల్లుడు వచ్చేదాక అమావాస్య ఆగుతుందా ? నువ్వు వచ్చే వరకు పూజలు అవీ ఆపుకొని మేము వుండాలా ఏమిటి ? పూజ ఎప్పుడో పూర్తయిపోయింది. గుడిని మూసివేసే పనిలో వున్నాను, కళ్ళు కనబడడం లేదా ?" అని విసుగ్గా అన్నాడు. ఆ మాటలను వున్న విష్ణుసేనుని వదనంలో నితుత్సాహం కమ్ముకుంది. " అయ్యో ఎంత పని జరిగింది ? పని గొడవలో పడి నా ఇష్టమైన పరమ శివుని పూజను చూడలేకపోయానీ రోజు. ఎందుకిలా జరిగింది ప్రభు ? నేను ఏం పాపం చేసాను?" అని కళ్ళ నీళ్ళ పర్యంతరం అయ్యాడు.

విష్ణుసేనుని మాటలు విన్న పూజారి ఒకింత ఆశ్చర్యానికి గురయ్యాడు. తాను రోజులకు రోజులు పూజలు మానేసినా ఏం అనుకోలేదు. వీడు మాత్రం ఒక్క రోజు పూజను చూడలేకపోయినందుకు ఇంతగా బాధపడుతున్నాడు. ఒట్టి వెర్రి బాగులవాడిలా వున్నాడు, ఈ పూటకు వాడిని తృప్తి పరిచే నాలుగు ముక్కలు చెప్పి పంపించేద్దామనుకొని " విష్ణుసేనా ! నిన్ను చూస్తే నాకెంతో బాధ కలుగుతోంది. అయితే ఒక్క పని చెయ్యి. నీ బాధను నాకు ఇచ్చి,ఈ పూటకు పరమ శివుని పూజ శస్త్రోక్తంగా చేసినందుకు లభించే పుణ్యం నువ్వు తీసుకో " అని అన్నాడు.

అందుకు విష్ణుసేనుడు ఎంతగానో సంతోషించి " ధన్యుడిని స్వామీ! నాకు ఇంతకంటే వేరే భాగ్యం ఏముంటుంది ? సంతోషంగా నా బాధను మీకు ఇచ్చి మీరు చేసిన శివ పూజ పుణ్యమంతా నేను తీసుకుంటాను !" అని అన్నాడు.

తన ఆరాధ్య దైవం పరమ శివుని పూజ కళ్ళారా చూడలేకపోయినా ఆ పూజ తాలూకు పుణ్యం మనకు దక్కిందని ఆనందంతో గాలిలో తేలుతున్నట్లుగా భావిస్తూ ఇంటికి వెళ్ళిపోయాడు విష్ణుసేనుడు .

ఆ రాత్రి విష్ణుసేనునికి ఒక స్వప్నం వచ్చింది. అందులో పరమేశ్వరుడు ప్రత్యక్షమై " నా పరమ భక్తుడవైన నువ్వు ఇంత నీచంగా ప్రవర్తిస్తాడనుకోలేదు" అని ఆగ్రహం వెలిబుచ్చాడు. "నేనేం చేసేది స్వామీ? పనులలో పొరపాటున ఆలస్యం అయినందువలన నీ ఆరతి కార్యక్రమానికి హాజరు కాలేకపోయాను.అందుకు నన్ను క్షమించు మహాదేవా !: దీనంగా ప్రార్ధించాడు విష్ణుసేనుడు. "అది సరే! కాని నీ బాధను ఆ పూజారికి ఇచ్చి శివపూజా ఫలితాన్ని నీవెందుకు స్వీకరించావు?" ప్రశ్నించాడు శివుడు.

" ఐహికమైన పని సందడిలో పడిపోయి ఎంతో పవిత్రమైన నీ పూజను చూడలేకపోయాను దేవా! అందుకోసమే స్వచ్ఛందంగా ఆ పూజారి అందించిన పూజా ఫలితాన్ని స్వీకరించాను తండ్రీ" మరింత వినయంగా చెప్పాడు విష్ణుసేనుడు .

అందుకు శంకర భగవానుడు చిన్నగా మందహాసం చెసి "నాయనా ! భక్తులు భగవంతుని కరుణా కటాక్షాలకోసం ఏ విధంగా ఎదురు చూస్తారో అదే విధంగా భక్తులు చూపించే ప్రేమానురాగాల పట్ల మేమెంతో సంప్రీతి చెందుతాము. ప్రతీ రోజూ సమయానికి నా పూజకు హాజరు కావాలన్న పట్టుదల, ఒక్క రొజు రాలేకపోయినందుకు నీలో కలిగిన నిరాశ నాకెంతో ఆనందం కలిగించాయి.కాని ఆ పూజారి విషయం వేరు. ఏదో మొక్కుబడిగా పూజా పునస్కారాలను చేస్తూ అనుక్షణం భక్తులు వేసే కానుకల మీదా, దేవాలయ ధర్మకర్తలు ఇచ్చే జీత భృత్యాలపైనే అతని దృష్టి కేంద్రీకృతమై వుంటుంది.అన్ని సంవత్సరాల నుండి పంచాక్షరి మంత్రాన్ని జపిస్తున్నా ఆ మంత్ర మహత్యంపై లేశమైనా విశ్వాసం అతనికి లేదు. అందుకే గంటల తరబడి అన్యమనస్కుడై ఆ పూజారి చేసే షోడశోపచార పూజల కంటే అయ్యో ! ఈ పూట నా భగవంతుని పూజకు హాజరు కాలేకపోయానని నువ్వు వెలిబుచ్చిన నిరాశ, అసంతృప్తులే నా కెంతో విలువైనవి. వాటిని అనవసరంగా ఆ పుజారికి ఇచ్చి వచ్చిన పుణ్యాన్ని కాస్తా పోగొట్టుకున్నావు." అని హితోపదేశం చేసి పరమ శివుడు అంతర్ధానమయ్యారు.

అప్పుడు విష్ణుసేనునికి నిద్రా భంగం కలిగింది. శంకర భగవానుని హితోపదేశం వలన అతనిలో జ్ఞానోదయం అయ్యింది. ఆడంబరమైన పూజలు, హృదయ శుద్ధి లేని జప తపస్సుల కంటే అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించే ఒక పుష్పానయినా ఆ భగవంతుడు ఎంతో సంతోషంగా స్వీకరిస్తాడని, భగవంతుని అనుగ్రహం, కరుణా కటాక్షాల ప్రాప్తి కోసం సర్వశ్య శరణాగతి, నిశ్చలమైన భక్తి ఒక్కటే మార్గమని తెలుసుకొని, తదనుగుణంగా తన జీవితమంతా ఆచరించాడు.

– సి హెచ్ ప్రతాప్
హైదారాబాద్, 95508 51075

# భక్తుల కోరికలు నెరవేర్చే వేములాడ రాజన్న

### శివరాత్రికి వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ముస్తాబు

వేములవాడ పుణ్య క్షేత్రంలో వెలసిన దేవుడు వేములవాడ రాజన్నగా తెలుగు నాట ఎంతో ప్రసిద్ది. ఈ ఆలయానికి పౌరాణిక, చారిత్రిక ప్రాముఖ్యత ఎంతో ఉంది. వేముల వాడ పూర్వ నామం లేంబుల వాటిక. కాలక్రమంలో "లేంబుల వాడ"గా ఆ తర్వాత "వేముల వాడగా" రూపాంతరం చెందినది. ఈ ఆలయాన్ని చోళ రాజులలో ప్రముఖుడైన



రాజ రాజ నరేంద్రుడు నిర్మించినట్లు చరిత్రకాధారాలున్నాయి. క్రీ.శ. 750 నుండి 175 సంవత్సరాలపాటు చాళుఖ్యులు, ఇక్ష్వాకులు. పరిపాలించినట్లు ఇక్కడ లభ్యమైన చారిత్రక ఆదారాలను బట్టి తెలుస్తున్నది. ఒకనాడు ఈ ప్రాంతం శైవ, వైష్ణవ, జైన మతాలకు కేంద్రంగా వుండేదని తెలుస్తున్నది. అనంతర కాలంలో ఈ ప్రాతం కాకతీయుల, డిల్లీ సుల్తానుల ఆధీనంలో వున్నట్లు చరిత్రను బట్టి తెలుస్తున్నది. రాజ రాజేశ్వరుని వేములవాడ రాజన్న అని ప్రేమతో పిలుచు కుంటారు.

ప్రధాన ఆలయంలో రాజరాజేశ్వరునికి కుడి వైపున రాజ రాజేశ్వరీ అమ్మవారు, ఎడమ వైపున లక్ష్మి సమేత గణపతి ఉన్నారు. ఆలయ ముఖ ద్వారం పై గజలక్ష్మి, సింహ ద్వారానికి ఎదురుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం వున్నది. ఆలయం చుట్టూ బాల రాజేశ్వర, విఠలేశ్వర, ఉమామహేశ్వర, బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయాలున్నాయి. సమీపంలో నగరేశ్వర, వేణుగోపాలస్వామి మొదలగు ఆలయాలున్నాయి. జగన్మాత స్వరూపిణి అయిన బద్ది పోచమ్మ ఆలయం కూడ వున్నది. దేవాలయం ప్రక్కనే వున్న ధర్మకుండం (పుష్కరిణి) చాల పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. దక్ష యజ్ఞ సమయంలో వీరభద్రుని చేతిలో చేతులు కోల్పోయిన సూర్యుభగవానుడు, ఈ పుష్కరిణిలో స్నానం చేయగా చేతులు వచ్చాయని పురాణ గాధ.

దేవేరి శ్రీ పార్వతీ రాజరాజేశ్వరీదేవి సమేతుడై శ్రీ రాజరాజేశ్వరుడు లింగరూపంలో వెలసి నిత్య పూజలందు కుంటున్నాడు. శ్రీ కాశీనగరి, చిదంబరపురి, శ్రీశైల, కేదారాది శివక్షేత్రాల వలె వేములవాడ క్షేత్రం మహిమాన్వితమై భక్తకోటిని తరింప జేస్తున్నది. లేంబాల వాటికగా, భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా నామాంతరాలు కలిగివున్న ఈ క్షేత్ర ప్రశస్తి భవిష్యత్తోత్తర పురాణంలోని రాజేశ్వర ఖండంలో పేర్కొన బడింది. కృత యుగంలో దేవేంద్రుడు లోక కంటకుడైన వృత్తాసురుడు అనే రాక్షసుని సంహరించి తదనంతరం సంక్రమించిన బ్రహ్మహత్యా పాతకం తొలగించేందుకు పలు క్షేత్రాదులు తిరుగుతూ వేములవాడ క్షేత్రానికి విచ్చేసి ధర్మకుండ పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని అర్చించి పునీతుడైనట్టు రాజేశ్వర ఖండంలో వివరించ బడింది.

త్రేతాయుగంలో దక్షుడు గంధమాదన పర్వతంపై యజ్ఞం చేయగా, శివ యజ్ఞ భాగలేమితో యున్న మంత్ర పూతమైన హవిస్సును సూర్యుడు తీసుకొని తన నిజబాహువులు కోల్పోయాడట. శతవత్సరముల అనంతరం సూర్యుడు విప్రుల సూచనలపై ఈ క్షేత్రంలో స్వామివారిని ఆరాధించి తిరిగి బాహువులు పొందినట్లు, అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు పురాణాంతర్గత కథనం. దండకారణ్య ప్రాంత సంచారణ సమయంలో శ్రీ సీతారామ లక్ష్మణులు, అరణ్య వాసంలో పంచ పాండవులు ఈ క్షేత్రాన్ని సందర్శించి పూజలు చేసినట్లు, స్వామివారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణ విదితం. కాశీ, చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరంలను పావనం చేసిన తరువాత శివుడు వేములవాడ వేంచేసాడని పురాణ కథనం.

ఏ ఆలయంలోలేని ప్రత్యేక సాంప్రదాయం ఈ ఆలయంలో వున్నది. పిల్లలు పుట్టని దంపతులు పిల్లలు కలగాలని స్వామి వారికి మొక్కుకొని, పిల్లలు కలిగాక ఆ బాలునితో, ఒక కోడె దూడను తెచ్చి, ఆలయం చుట్టు తిప్పి ముందున్న స్థంబానికి కట్టి వెళతారు. దీన్నే కోడే మొక్కు అంటారు.



కోడే దూడను తెచ్చుకోలేని దూర ప్రాంతం వారి సౌకర్యార్థం ప్రస్తుతం ఇక్కడ ఆ సమయానికి కోడే దూడలను అద్దెలకు ఇస్తారు. మహా శివ రాత్రి వంటి పర్వ దినాలల్లో కోడే మొక్కు చెల్లించుకొనే వారి సంఖ్య వేలలో వుండడాన్ని బట్టి చూస్తే ఈ ఆలయ ప్రాశస్త్యం ఎంత గొప్పదో తెలుస్తుంది. అదే విధంగా స్వామివారికి బెల్లం సమర్పించడం కూడ ఇక్కడున్న మరో ఆచారం. మరెక్కడాలేని మరో ఆచారం కూడ ఇక్కడ మరొకటి వున్నది. రోగాల బారిన పడిన లేక ఇతర కష్టాల బారిన పడిన స్త్రీలు రాజరాజేశ్వరునికి మొక్కుకొని అవి తీరాక ఆది బిక్షువు అడుగు జాడల్లోనే జీవితాంతం బిక్షాటన వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహా శివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో వుంటారు.

శివరాత్రి రోజున మూడు లక్షలకు పైగా భక్తులు రాజరాజేశ్వర స్వామిని సేవించుకుంటారు. ఆ రోజున ప్రత్యేక పూజలు జరుపుతారు. వంద మంది అర్చకులతో మహాలింగార్చన జరుపుతారు. అర్ధరాత్రి వేళ శివునికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తారు. రాత్రివేళ దీపాలంకరణలతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. వేములవాడ కరీంనగర్‌కు 36 కిమీల దూరంలో కరీంనగర్ - కామారెడ్డి దారిలో ఉంటుంది. హైదరాబాద్ నుంచీ, కరీంనగర్ నుంచీ ఎక్స్ ప్రెస్ బస్సులు నడుస్తుంటాయి.

ఈ నెల 17నుండి 19వరకు మహా శివరాత్రి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. 18న శనివారం ఉదయం 12గంటల నుండి 3 గంటల వరకు పురజనులకు సర్వ దర్శనం, 3.30నుండి 4వరకు ఆలయ శుద్ధి, మంగళ వాద్యాలు, 4నుండి 4.25వరకు సుప్రభాతం, 4.25నుండి 6వరకు ప్రాతః కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, 7గంటలకు టిటిడి మరియు 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4గంటలకు శివ దీక్షా స్వాముల దర్శనం, 6గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మంటపంలో మహా లింగార్చన, రాత్రి 11.35కు లింగోద్భవ కాలమందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# రైతు సంక్షేమంలో ఆదర్శం తెలంగాణ

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది. రైతు సంక్షేమంలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి అన్నది కళ్లముందున్న ప్రబల సాక్ష్యం. ఉమ్మడి ఎపితో పోల్చుకుంటే తెలంగాణ ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలకు మాత్రమే తెలుసు. విమర్శించే రాజకీయానేతలకు అభివృద్ధి కానరాదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి..వాటిని అమలు చేస్తున్న మహా నాయుకుడు కెసిఆర్. రైతులకు మద్దతు ధరను రాబట్టే విషయంలో కేంద్రంతో అలుపెరుగని పోరాటం చేశారు. ధాన్యం సేకరణ అన్నది జాతీయ విధానం కావాలన్న టిఆర్ఎస్ వాదనకు మద్దతు లభించింది. రైతులను ఆదుకునేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిటల ఏర్పాటుకు కూడా సంకల్పించారు. దీని అమలుకు త్వరలోనే ప్రయత్నిస్తామని కెసిఆర్ స్పష్టంగా చెప్పారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. వందశాతం భూరికార్డుల ప్రక్షాళన చేస్తామని చెప్పారు. ధరణి వెబ్‌సైట్‌లో భూముల వివరాలు పొందుపరిచారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై మరోసారి విశ్వాసం ఉంచి అధికారం కట్టబెట్టినందున అందుకు అనుగుణంగానే సిఎం కార్యాచరణతో ఉన్నారు. గత ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యంగా వదిలేశాయని, వారిని ఆదుకున్నందుకే మళ్లీ ప్రజలు తమకు ఓటు వేసారన్న ధీమాతో మరోమారు హ్యాట్రిక్ విజయం కోసం సాగుతున్నారు. రైతుబీమా పరిహారం బాధిత కుటుంబాలకు కేవలం పదిరోజుల్లోనే అందుతున్నది. ప్రభుత్వ కార్యాలయాలకు తిరుగకుండా, పైరవీలు చేయకుండానే బాధిత కుటుంబాల ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అవుతున్నది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ అధికారులను కూడా నియమించలేదని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ మండిపడ్డారు.




ఇదివరలో సర్వేయర్లు లేరు.. వ్యవసాయ విస్తరణాధికారుల వ్యవస్థను కూడా నిర్వీర్యం చేశారు. తెలంగాణలో రైతే రాజు అయ్యే పరిస్థితులు వచ్చాయని ఇప్పటికే పలువురు ప్రశంసించారని పేర్కొన్నారు. ధరణి వెబ్‌సైట్‌తో భూరికార్డుల ప్రక్షాళన పూర్తిచేసి దేశంలో భూరికార్డులకు కూడా రైతుబంధు, రైతుబీమా పథకాల మాదిరిగా మార్గ దర్శకంగా నిలువబోతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యం ఇరిగేషన్ అని, కోటీ 25 లక్షల ఎకరాలకు నీరం దించబోతున్నామని సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన మరోమారు తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటిందని నిరంజన్ రెడ్డి స్పష్టంచేశారు. సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటివరకు రూ.99 వేల కోట్లు ఖర్చుపెట్టామని, వచ్చే మార్చినాటికి మరో ఏడెనిమిది వేల కోట్లు ఖర్చువుతాయని చెప్పారు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి రూ.లక్షా 17వేల కోట్లు ఖర్చు చేయబోతున్నామన్నారు. మనకు కేటాయించిన నీటివాటాను సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రణాళికలు అమలుచేస్తున్నామని చెప్పారు. ప్రకటించిన అన్ని హామీలు అమలు చేస్తామన్న కెసిఆర్ హామీ ఇందుకు నిదర్శనమని అన్నారు.

# రెండుదశాబ్దాల చరిత్రలో ఎన్నో మైలురాళ్లు

తెలంగాణ ఉద్యమ పార్టీగా అవతరించిన గులాబీ దళం..ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సమకాలీన రాజకీయాల్లో తిరుగులేని పాత్రను పోషిస్తోంది. కెసిఆర్ సారధ్యంలో ఏర్పడ్డ టిఆర్ఎస్ రెండు దశాబ్దాల చరిత్రలో ప్రజలతో విడదీయరాని బంధాన్ని పెనవేసుకుంది. తెలంగాణ ప్రజలతో పేగుబంధాన్ని పెంచుకుంది. బలమైన పార్టీగా అవతరించింది. ఆయన నాయకత్వ పటిమ, వాగ్దాటి, వ్యూహ చతురత, బలమైన సంకల్పం కారణాలుగా నిలిచాయి. ఆనాటి సిఎం చంద్రబాబు కూడా కేసీఆర్‌ను తేలికగా తీసుకున్నారు. ప్రజల్లో తెలంగాణ సెంటిమెంట్ ఉన్నా పెద్దగా ఫలించదని లెక్కలు వేశారు. కేసీఆర్ పార్టీ ప్రకటన చేసిన వెంటనే, పరిణామాలను పరిశీలించాక కూడా నమ్మిక చేకూరలేదు. అందుకే ఆయన ఫెయిల్ అయ్యాడు..కెసిఆర్ పాస్ అయ్యాడు. కేసీఆర్ తన పదవులకు రాజీనామా చేసి ఉద్యమాన్ని ఉరకలెత్తిస్తారని ఊహించలేక పోయారు. 2001 ఏప్రిల్ 27న ఉదయం 9 గంటల సమయం జలదృశ్యంలో ఓ చిన్న వేదిక ఏర్పాటుతో మొదలైన ప్రస్తానం అక్కడే కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగిన తీరు ఆనాటి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తుండే ఉంటుంది. ఇక్కడినుంచే ఓ మహా ఉద్యమం ప్రారంభమై అది మహాప్రభంజనంగా మారి తెలంగాణ చరిత్రను తిరగరాస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. తెలంగాణ కోసం కోట్లాది ప్రజలను ఒక్కతాటిపైకి కేసీఆర్ తీసుకుని రావడంలోనే అసలుసిసలు విజయం దాగింది. ఇలా జరుగుతుందని ఆనాటి పాలకుల కనీసంగా కూడా అనుకోలేదు. కానీ కాలం అన్నింటికీ సమాధానం చెబుతుందన్న సామెతే నిజమయ్యింది. జలదృశ్యంలో మొదలైన ప్రస్థానం భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన విధానంతో సాగింది. ఒకు ఇద్దరుగా, ఇద్దరు నలుగురుగా ఇలా మొత్తం తెలంగాణ అంతా కెసిఆర్ వెన్నంటి నడిచింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని కేసీఆర్ తీసుకున్న దృఢనిర్ణయంతో తెలంగాన కదిలింది. ప్రొఫెసర్ జయశంకర్ మార్గ నిర్దేశరలో కేసీఆర్ తెలంగాణలోని ప్రతి ఊరును కదిలించారు. ఊళ్లన్నింటిని ఉద్యమ కార్యక్షేత్రాలుగా మలిచారు. దగాపడిన తెలంగాణను విముక్తి చేశారు. పార్టీ ప్రారంభ రోజుల్లో కేసీఆర్‌ను విమర్శించిన టీడీపీ తదితర పార్టీలు తెలంగాణలో ఉనికిని కోల్పోయాయి. గుప్పెడు మందితో పోరాటాన్ని ప్రారంభించి కోట్ల మందిలో ఉద్యమస్ఫూర్తి రగిలించారు. రాష్ట్ర సాధన కోసం దేశాన్ని కదిలించి గమ్యాన్ని ముద్దాడారు. తనపై ఎన్ని విమర్శలు వచ్చినా, ఉద్యమాన్ని బదనామ్ చేసినా, కెసిఆర్ తెలంగాణ వాడే కాదన్నా ఎక్కడా వెరవలేదు. అందుకే తెలంగాణ సాకారం అవుతున్న దశలో విమర్శించిన నేతలంతా కెసిఆర్ వద్దకు క్యూ కట్టారు. అందుకే ఇప్పుడు కేంద్రంలోని బిజెపిని సవాల్ చేయగలిగే స్థాయిని చేరింది.



# జాతీయ వార్తలు

## ఒక భావజాలం, వ్యక్తి దేశాన్ని మార్చలేరు: ఆర్ఎస్ఎస్ చీఫ్

**నాగ్‌పూర్ . ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు):** ప్రపంచంలోని 'మంచి దేశాలు' ఆలోచనలతో నిండిపోయి ఉన్నాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధ్యక్షుడు మోహన్ భగవత్ అన్నారు. ఒక వ్యక్తి దేశాన్ని తయారు చేయలేరని లేదా విచ్ఛిన్నం చేయలేరని, అలాగే ఒక భావజాలం కోడా దేశ నిర్మాణం చేయడం కానీ, విచ్ఛిన్నం చేయడం కానీ జరగదని నాగ్‌పూర్‌లో రాజరత్న అవార్డు కమిటీ ఏర్పాటు చేసిన అవార్డు వేడుకలో ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్ అన్నారు. ఒక వ్యక్తి, ఒక ఆలోచన, ఒక సమూహం, ఒకే భావజాలం దేశాన్ని తయారు చేయలేవని, నాశనం చేయలేవని, ప్రపంచంలోని మంచి దేశాలకు అన్ని రకాల ఆలోచనలు ఉన్నాయని మోహన్ భగవత్ అన్నారు. ప్రజలు తమ అహంకారాన్ని పెంచుకోకూడదు మరియు భౌతికవాదానికి దూరంగా ఉండకూడదు. ఎప్పుడూ సత్యానికి కట్టుబడి ఉండాలి. ప్రపంచం ఒక భ్రమ, బ్రహ్మమే సత్యం.' ప్రజలు ఎప్పుడూ నిజమే మాట్లాడాలని మోహన్ భగవత్ సూచించారు. ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్ ఫిబ్రవరి 16 నుండి ఐదు రోజుల పర్యటన కోసం బరేలీకి వెళ్తున్నారు.

### కోయంబత్తూరు కారు పేలుళ్ల కేసులో

## 3 రాష్ట్రాల్లో ఎన్ఐఏ దాడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు):** తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం ఉదయం దాడులు నిర్వహించింది. గతేడాది కోయంబత్తూరు, మంగళూరు పేలుళ్లకు సంబంధించి ఈ దాడులు జరిగాయి. 3 దక్షిణాది రాష్ట్రాల్లో దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు ఎన్ఐఏ అనుబంధ సంస్థలు రహస్యంగా దాడులు నిర్వహించడం కలకలం రేపింది. తెల్లవారుజామున ప్రజలు కళ్లు తెరవగానే పోలీసులు, ఏఎన్ఐ బృందాలు నిందితుల ఇళ్ల వద్దకు వెళ్లారు. 2022 అక్టోబర్ 23న కోయంబత్తూరు సమీపంలోని ఉక్కడంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనకు సంబంధించి దాడులు నిర్వహిస్తున్నారు. కోయంబత్తూర్ పేలుళ్లలో 29 ఏళ్ల జమీషా ముబిన్ మరణించింది. ఇద్దరు నిందితులు షేక్ హిదాయతుల్లా, సనోఫర్ అలీలను డిసెంబర్‌లో ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు 11 మందిని అరెస్టు చేశారు.

## శ్రద్ధా హత్య కేసు తరహాలోనే మరో ఘటన

### రాజధాని ఢిల్లీలో బాలిక హత్య

### మృతదేహాన్ని ఫ్రిజ్‌లో ఉంచిన మరో ఉదంతం

**న్యూఢిల్లీ . ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు):** రాజధాని ఢిల్లీలో జరిగిన శ్రద్ధాహత్య కేసు మాదిరిగానే.. మరో బాలిక హత్య తర్వాత మృత దేహాన్ని ఫ్రిజ్‌లో ఉంచిన మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలోని బాబా హరిదాస్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాహిల్ గెహ్లాట్ అనే యువకుడు తన భాగస్వామి నిక్కీ యాదవ్‌ను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని మిత్రవన్ గ్రామంలోని తన దాబాలోని ఫ్రిజ్‌లో దాచిపెట్టాడు. మృత దేహాన్ని ఘటనా స్థలానికి తరలించేలోపే ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరూ ఉత్తమ్ నగర్‌లో కోచింగ్‌గా ఉన్నారు. క్రమంగా స్నేహం ప్రేమగా మారింది. ఇద్దరూ లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో జీవించడం ప్రారంభించారు. మరో అమ్మాయిని పెళ్లి చేసుకోవద్దని నిక్కీ సాహిల్‌ను కోరేది. తనతో పాటు గోవా వెళ్లమని సాహిల్‌ని కూడా ఒప్పించింది. కానీ సాహిల్ నిరాకరించాడు. అప్పుడు ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో సాహిల్ నిక్కీని కాశ్మీరీ గేట్, దగ్గర సాహిల్ నిక్కీని చంపాడు. ఆ తర్వాత నిక్కీ డెడ్ బాడీని పక్క సీటుపై పెట్టుకుని ఢిల్లీ రోడ్లపై 40 కి.మీ.ల మేర తిరిగాడు. గ్రామంలోని చాలా కాలం పాటు మూసివేయబడిన ధాబాలోని ఫ్రిజ్‌లో మృతదేహాన్ని దాచాడు.

## మరో కొత్త వందే-భారత్ ఎక్స్‌ప్రెస్

### -కేంద్ర రైల్వే మంత్రి హామీ

**ఖజురహో-మధ్యప్రదేశ్ ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు) :** ప్రయాణికుల సౌకర్యాలపై భారతీయ రైల్వే నిరంతరం కృషి చేస్తోందని, గత కొద్దిరోజులుగా ముంబైలో రెండు సెమీ హైస్పీడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారని, దేశంలోని వివిధ మూలల్లో ప్రభుత్వం వందే భారత్ రైలును కవర్ ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. సన్నీ వరల్డ్ టూరిజం సిటీ ఖజురహో త్వరలో రైలు రవాణా పరంగా పెద్ద బహుమతిని అందుకోబోతోంది. ఢిల్లీ నుంచి ఖజురహోకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ త్వరలో ప్రారంభం కానుందని, ఖజురహో ఎంపీ విష్ణుదత్త శర్మకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ హామీ ఇచ్చారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఖజురహో ఎంపీ విష్ణుదత్ శర్మ ఢిల్లీలో ఉన్న సమయంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. బుందేల్‌ఖండ్ ప్రాంతంలో రైలు సౌకర్యాలను త్వరితగతిన అభివృద్ధి చేస్తామని కేంద్ర రైల్వే మంత్రి వైష్ణవ్ హామీ ఇచ్చారు. లలిత్‌పూర్-సింగ్రౌలీ రైలు మార్గం పనులు త్వరలో ప్రారంభిస్తామని రైల్వే మంత్రి వైష్ణవ్ ఎంపీ శర్మకు హామీ ఇచ్చారు.

## లాకర్లోని నగలు, డబ్బులు భర్తకు తిరిగి ఇవ్వడం కుదరదు : కేరళ హైకోర్టు తీర్పు

**త్రివేంద్రం ఫిబ్రవరి16 (ప్రజా మంటలు):** భార్య పేరిట లాకర్‌లో ఉంచిన బంగారు ఆభరణాలను భర్తకు లేదా భర్త కుటుంబానికి ఇవ్వలేమని కేరళ హైకోర్టు మంగళవారం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. కట్నం డబ్బులు, బంగారు ఆభరణాలు వెనక్కి తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. పెళ్లి సమయంలో తన భర్తకు డబ్బు, నగలు ఇచ్చినట్లు అందులో పేర్కొన్నారు. తనకు 2002లో వివాహమైందని, నిశ్చితార్థం రోజున తన భర్తకు 5 లక్షల రూపాయల నగదు, పెళ్లి సమయంలో 100 తులాల బంగారు ఆభరణాలు ఇచ్చినప్పుడు. అలాగే భార్య పేరు మీద లాకర్ బుక్ చేసుకునేందుకు భర్తకు లక్ష రూపాయలు,మా నాన్న తన భర్తకు రూ.2 లక్షలు ఇచ్చాడని, నా పేరు మీద అతని ఇల్లు కొనుక్కోవాలని మహిళ పేర్కొంది. జస్టిస్ అనిల్ కె నరేంద్రన్ మరియు జస్టిస్ పిజి అజిత్ కుమార్‌లతో కూడిన కేరళ హైకోర్టు బెంచ్ కేసు విచారణలో వరకట్న నిరోధక చట్టం 1961 ప్రకారం దాన్ని తిరిగి పొందడం సాధ్యం కాదని అవి ఆమెకే చెందుటసాయని తీర్పు చెప్పారు.

వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్ 7 ఏంటి?..

కట్నం డబ్బులు, బంగారు ఆభరణాలు వెనక్కి తీసుకోవచ్చా లేదా అన్నదే హైకోర్టు ముందు వచ్చిన ప్రధాన ప్రశ్న. ఎందుకంటే 1961 వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్ 7 వరకట్నం ఇవ్వడం లేదా స్వీకరించడం చట్టవిరుద్ధమని పేర్కొంది. కట్నంగా ఇచ్చిన డబ్బు లేదా బంగారు ఆభరణాల రికవరీ కోసం డిక్రీని కోరవచ్చా అనే ప్రశ్నను కోర్టు మొదట పరిగణించింది. ఎందుకంటే అటువంటి లావాదేవీ చట్టం ద్వారా నిషేధించబడినందున చెల్లదు. వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం కట్నం తీసుకోవడం లేదా ఇవ్వడం నిషేధించబడింది. అదే చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం, వరకట్నాన్ని లబ్ధిదారునికి తిరిగి ఇచ్చే బాధ్యత గ్రహీతపై ఉంటుంది. వరకట్నంగా సంబంధిత వ్యక్తికి అందజేసిన ఘనపదార్థాలు లేదా ఆభరణాలను తిరిగి పొందేందుకు స్త్రీని అనుమతించడమే చట్టంలోని సెక్షన్ 6 యొక్క లక్ష్యం అని కోర్టు గమనించింది.

# నేడు కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

### నగరంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

### మంత్రి తలసాని ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను హైదరాబాద్ మహానగరంలో ఘనంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. 17న నగర వ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. నెక్లెస్ రోడ్‌లోని సంజీవయ్య పార్ పకన ఉన్న థ్రిల్ సిటీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సంక్షేమ పథకాలపై జబర్దస్త్ కళాకారులతో ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది. భారీ కేక్ కటింగ్, భోజన ఏర్పాట్లు. వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ జరుగు తంది. అలాగే సికింద్రాబాద్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆయుష్మ హోమం చేపట్టనున్నారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మృత్యుంజయ హోమం, రాజశ్యామల యాగం నిర్వహించనున్నారు. సికింద్రాబాద్ గణేశ్ ఆలయంలో చండీయాగం, జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అభిషేకం చేపట్టనున్నారు. సికింద్రాబాద్ గణేశ్ దేవాలయంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహిస్తారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో సీఎం కేసీఆర్ గోత్రనామాలతో అర్చన చేస్తారు. లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో లక్ష పుష్పార్చన నిర్వహిస్తారు. కింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఉన్న వెస్లీ చర్చిలో, అబిడ్స్‌లోని వెస్లీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. నాంపల్లి దర్గాలో, నల్లగుట్ట మసీదులో చాదర్ సమర్పణ జరుగనుంది. మీర్ పేట గురుద్వార్‌లో హర్దాస్, గౌలిగూడ గురుద్వార్‌లో హర్దాస్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. గాంధీ హాస్పిటల్‌లో బీఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తారు. మాజీ కార్పొరేటర్ శేషుకుమారి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తామని తెలిపారు. అన్ని నియోజకవర్గాలు, డివిజన్‌లలో రక్తదానం, పండ్లు పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. కేక్ కటింగ్‌లతోపాటు మొక్కలు నాటడం.. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నాయకులు, పార్టీ శ్రేణులు సమాయత్త మవుతున్నారు. వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని ప్రధాన కూడళ్లు, వీధులు గులాబీరంగును పులుముకున్నాయి. 'దేశ్ కీ నేత కేసీఆర్' వంటి నినాదాలతో ఎటుచూసినా హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి. దేశ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న సీఎం కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నేతలు రహదారుల వెంట భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా ఏర్పాటుచేసిన భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కేసీఆర్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచేందుకు ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## పేదలకు అండగా నిలిచిన మహానేత సిఎం కెసిఆర్

### కెసిఆర్ బర్త్ డేకు మొక్కలు నాటాలి: ఎర్రబెల్లి



**వరంగల్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, కెసిఆర్ బర్త్‌డే సందర్భంగా ప్రత్యేక టిఆర్ఎస్ కార్యకర్తలు మొక్కలు నాటాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. మొక్కలు నాటి సిఎం కెసిఆర్‌కు కానుకగా ఇద్దాన్నారు. ఇది మన సమాజాన్ని పచ్చగా ఉంచుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇకపోతే తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రామల అమల్లో సిఎం కెసిఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతుకు రైతుబంధు పథకం కింద పంట పెట్టుబడి అందుతుంది. భూములకు సంబంధించి ఏవైనా ఇబ్బందులుండి ఇప్పుడు పంట పెట్టుబడి రాని రైతుల సమస్యలను పరిష్కరించి, వారికి కూడా పంట పెట్టుబడి అందిస్తాం. రైతులకు పంట పెట్టుబడి ఇచ్చే ఈ రైతుబంధు పథకం ఇక నిరంతరాయంగా కొనసాగుతుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఆరేళ్ల కింద వ్యవసాయం అంటే గిట్టుబాటుకానిదిగా, దండగగా ఉండేనని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాన్ని పండగగా మార్చేందుకు సిఎం కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు రైతు పంట పెట్టుబడి కోసం ఎవరివైపు చూడకుండా ఉండేందుకు ఎకరా నికి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఇంత వరకు రైతుకు పంట పెట్టుబడి ఇచ్చిన ప్రభుత్వంగానీ, నాయకులుగానీ లేరన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పంట పెట్టుబడి పథకంవైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. వ్యవ సాయానికి కనీసం రెండు గంటలు కూడా కరెంటు రాని పరిస్థితిని మార్చి ఇప్పుడు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారని, కోటి ఎక రాలను మాగా ణాగా మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నారని అన్నారు. రైతులకే కాకుండా పేదింట్లో ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కావద్దని లక్షా 116 రూపాయలను ఇస్తున్నారన్నారు. పేదింట్లో ఆడపిల్ల గర్భం దాల్చితే ప్రసవం అయ్యే వరకు పని చేయాల్సి వస్తుందని గుర్తించిన సిఎం కేసిఆర్ ఇక అలాంటి పరిస్థితి ఉండొద్దని ప్రసవానికి మూడు నెలల ముందు, ప్రసవం తర్వాత మూడు నెలల వరకు నెలకు 2000 రూపాయల చొప్పున ఆరు నెలల పాటు 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే అదనంగా 1000 రూపాయలు కలిపి 13వేల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా తల్లిబిడ్డలను అమ్మఒడి వాహనంలో ఇంటి దగ్గర దించుతున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు. ఇంతటి మంచి పథకాలు అమలు చేస్తున్న సిఎం కేసిఆర్ ను నిండు మనసుతో దీవించాలని కోరారు.

## విద్యుత్ సమస్యకు చెక్ పెట్టిన తొలి సిఎం

### నిరంతర విద్యుత్‌తో సమస్యలు దూరం

### మారుతున్న వ్యవసాయ ముఖచిత్రం

**హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** నిరంతర విద్యుత్..కల కాదని తెలంగాణలో సిఎం కెసిఆర్ నిరూపించారు. కరెంట్ పోతే వార్త అన్న వాదన పైకి తీసుకుని వచ్చారు. టైమ్ చూసుకుని వంటింట్లోకి వెళ్లే ఆగత్యం లేకుండా చేశారు. అలాగే కరెంట్ లేక జిరాక్స్ సెంటర్లు మూతపడ్డ ఘటనలు మాయమయ్యాయి. లాంతర్లు పట్టి నిరసనలు తెలిపే రోజులు పోయాయి. ఇందిరాపార్క్ వద్ద పారిశ్రామిక వేత్తల నిరసనలు లేవు. ఇలా చెప్పుకుంటూ పోతే కరెంట్ కథలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణలో రైతే రాజు కావాలి.. తెలంగాణ రైతు రాజ్యం కావాలి! వ్యవసాయం చేయడం ఉత్సవంలా సాగాలి! రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రం సమగ్రంగా మారిపోవాలి.. అంతిమంగా బంగారు తెలంగాణ నిర్మాణం కావాలి! ఇది ఒక రాజకీయ పార్టీ సంకల్పంగా మాత్రమే చూడరాదు. దార్శనికుడైన నేత నాయకత్వంలో తీసుకున్న ప్రభుత్వ ఆలోచనగా చూడాలి. తన తపనంతా రాష్ట్రాభివృద్ధి కోసమేనని చాటిన సిఎం కెసిఆర్ రైతుల రక్షణ తన లక్ష్యమని ప్రకటించారు.

కాలుష్యకారక పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహంలో కనీసం పైసావంతు రైతుకోసం ఖర్చు పెడితే పక్కాగా, ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగితే దేశం బలడడమే గాకుండా ప్రపంచానికే పట్టెడన్నం పెట్టగలదు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కోటి ఎకరాల మాగాణంగా మార్చాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ మదిలో రైతులకు సంబంధించిన పటిష్టమైన ఆలోచనలు రావడం స్వాగతించాలి. విద్యుత్ సమస్యను అధిగమించిన తెలంగాణలో ఇటీవలే రైతులకు రెండు కార్లకు పెట్టుబడి అందిస్తామని సిఎం కెసిఆర్ ప్రకటన చేసి అమలు చేశారు. నిజంగానా రైతు కుటుంబాల్లో ఆశలు నింపింది. వట్టిపోయిన తెలంగాణలో వ్యవసాయాన్ని లాభదాయకం చేయడం అంత ఆషామాషీ కాదు. నదులు జీవం కోల్పోయాయి. చెరువులు ఆనవాళ్లు లేకుండా చేశారు. విద్యుత్ అందకుండా చేశారు. ఈ దశలో తెలంగాణ ఏర్పడ్డ ఏడున్నరేళ్లలో అద్భుతాలు రావాలని కోరుకోవడం అత్యాశే అవుతుంది. అయినా అడుగులు పడ్డాయి. రైతులకు కరెంట్ అందుతోంది. చెరువుల పూడికతీత ముమ్మరంగా సాగుతోంది. దీంతో చెరువుల్లో నీరుచేరి ఊళ్ళు కళకళలాడుతున్నాయి. ఇక ప్రాజెక్టుల పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇఅయినా వీటితోనే రైతులు బాగు పడ్డాయని ఎవరూ అనడం లేదు. అలాగే పాలకుడైన సిఎం కెసిఆర్ కూడా అనడం లేదు. నిజాయితీగానే వ్యవసాయాన్ని పండగ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామనే చెబుతున్నారు. రైతును నష్టాల ఊబిలోంచి లాగడమంటే రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం అన్నది కెసిఆర్‌కు తెలియంది కాదు. నిజంగా కెసిఆర్ ప్రకటించిన విధానాలు వ్యవసాయాన్ని బలోపేతం చేస్తాయనడంలో సందేహం లేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా చేసిన ఆలోచనగా భావించాలి. కల్తీ విత్తనాలు అమ్మేవారిపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించారు. రైతులకు జరిగిన నష్టాన్ని కంపెనీలే చెల్లించేలా చట్టం తెస్తామన్నారు. ఇంతకంటే రైతు మరేం కోరుకుంటాడు. పాలకులు ఏదైనా పథక రచన చేస్తే దానిని అమలు చేయించుకునే బాధ్యత విపక్షాలపైనా ఉంటుంది. విమర్శలకే ప్రతిపక్షాలు పరిమితం కారాదు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. రైతుల్ని సంఘటితం చేసి, అవసరమైన పంటలను పండించే క్రమంలో కూడా ఆలోచనలుచేస్తున్నారు. తెలంగాణను పంటల కాలనీలుగా విభజించి,ఇకపై ఏ జిల్లాలో ఏ పంటలు వేయాలో నిర్ణయిస్తామన్న ప్రకటనవల్ల అందరూ ఒకే రకమైన పంటలు వేసి నష్టపోకుండా చూడడం జరుగుతుంది.

## బిజెపి, కాంగ్రెస్ రాజకీయాలకు కాలం చెల్లింది

### దేశంలో మారుతున్న రాజకీయాలు - మోడీపై ప్రజలకు తొలగిన భ్రమలు

### నిర్ణయాకశక్తిగా మారనున్న కెసిఆర్ : ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

**వరంగల్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** కేంద్రంలో మోడీ వైఫల్యాలే లక్ష్యంగా బిఆర్ఎస్ తన గళాన్ని విప్పుతోంది. గొంతెత్తి గర్జిస్తోంది. మోడీ నిర్ణయాలను ఇప్పుడు ఎవరు కూడా ప్రశ్నించే స్థితిలో లేరని గుర్తించే కెసిఆర్ గళమెత్తారు. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్, బిజెపిల కాలం చెల్లిందని అన్నారు. జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు మోడీపై నమ్మకం పోయిందని, అలాగే కాంగ్రెస్‌ను మరోమారు ప్రజలు నమ్మే స్థితి లేదన్నారు. ధరల పెరుగుదల, పెట్రో ధరల దాడి, జిఎస్టీ వాతల గురించి బిజెపి నేతలుకూడా చర్చించడంలేదు. ఈ క్రమంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయం కేవలం కెసిఆర్‌తో సాధ్యమని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ముందే గుర్తించి కేంద్రంలో మోడీకి ప్రత్యామ్నాయం కావాలని కోరుకున్న మొదటి నాయకుడు సిఎం కెసిఆర్ అని గుర్తు చేశారు. ఫెడరల్ ఫ్రంట్ ప్రతిపాదన తీసుకుని వచ్చిన మొదటి నేత కూడా కెసిఆర్ అన్నారు. బిఆర్ఎస్ జాతీయ రాజకీయాల్లో సత్తా చాటనుందన్నారు. గతకొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచార సరళి, జాతీయ రాజకీయాల్లో వస్తున్న మార్పులు చూస్తుంటే సిఎంకెసిఆర్ ప్రధాని అయినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదన్నారు. గురువారం నాడాయన ఆర్ఎన్ఎ ప్రతినిధితో మాట్లాడుతూ ..భారత రాజకీయాల్లో ఏదైనా సాధ్యం అన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయాలు కేవలం కెసిఆర్‌కు మాత్రమే సాధ్యమని కడియం అన్నారు. ఢిల్లీలో నిర్ణాయక శక్తిగా అవతరించడానికి కెసిఆర్‌కు మాత్రమే అవకాశం ఉందన్నారు. కెసిఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ తరహా అభివృద్ధి చేయాలంటే కేసీఆర్‌ను ప్రధాని చేయాలని అకాంక్షించారు. 75 సంవత్సరాలు దేశాన్ని పాలించిన నాయకులు దేశ అభివృద్ధిని పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎనిమిదేళ్లలో రైతుల పక్షాన నిలబడి నిరుపేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.పేదల కుటుంబాలకు అండగా నిలుస్తున్న మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ ప్రధానిగా ఉంటే రైతు రాజ్యంగా తయారు చేస్తారని అన్నారు. కెసిఆర్ జాతీయనేతగా సమస్యలను పరిష్కరిస్తూ దేశ ప్రగతిని మరింత పెంచవచ్చన్నారు. ప్రస్తుతం దేశ ప్రజలకు మెరుగైన పాలన అందించే నాయకులు, ధృడ సంకల్పంతో ఉన్న సైనికుడు కావాలన్నారు. దేశ ప్రధాని మోదీకి ప్రజల సమస్యలపై ఎటువంటి అవగాహన లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజల సొమ్ముతో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వేలాది కోట్ల రూపాయాలు దోచుకున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్‌కు దేశాన్ని పాలించే సత్తా ఉంది. ఇప్పటికే తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు.. వాటి ఫలితాలపై అంతర్జాతీయ స్థాయిలో చర్చించుకుంటున్నాయి. తెలంగాణ వనరులు, అవసరాలపై పూర్తి పట్టున్న ఉద్యమ నేత సీఎం కావడం, అనతి కాలంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలపడం మామూలు విషయం కాదు. ఇలానే దేశావసరాలు, నదుల అనుంధానం, రైతులు, వ్యవసాయ రంగంపై స్పష్టమైన అవగాహన ఉంది. అలాంటి కేసీఆర్ ప్రధానమంత్రి అయితే దేశ ప్రజలు అన్ని విధాలా లబ్ధిపొందుతారని అన్నారు.

### బెంగళూరులో ఏరో ఇండియా షోలో

## జెట్‌ప్యాక్ సూట్ -సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్

**బెంగళూరు. ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు):** బెంగళూరులో జరుగుతున్న ఏరో ఇండియా షోలో జెట్‌ప్యాక్ సూట్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. దీని స్పెషాలిటీ ఏంటంటే.. ఈ సూట్ వేసుకుంటే జెట్ ప్లేన్ లాగా ఎగరవచ్చు. గ్యాస్ టర్బైన్ ఇంజిన్‌తో నడిచే ఈ సూట్ ధరించడం ద్వారా సైనికుడు 10 నుంచి 15 మీటర్ల ఎత్తులో ఎగరవచ్చు. ఈ సూట్ అన్నీ సీజన్ లలో పనిచేస్తుంది. 40 కిలోగ్రాముల వరకు బరువున్న జెట్‌ప్యాక్ సూట్ సహాయంతో, ఆర్మీ సిబ్బంది గంటకు 50 కిలోమీటర్ల వేగంతో 10 నిమిషాల పాటు నిరంతరంగా ప్రయాణించగలరు.

ఒక జెట్ ప్యాక్ 80 కిలోల బరువుతో ఎగురుతుంది. పర్వతాలు, ఎడారి మరియు మంచుతో కప్పబడిన ప్రాంతాలలో కూడా సూట్ పని చేస్తుంది. జెట్‌ప్యాక్ సూట్ ఎలా పని చేస్తుంది? అదేంటో తెలుసుకోండి.. జెట్‌ప్యాక్ సూట్‌లు గ్యాస్ లేదా ద్రవ ఇంధనంతో నడుస్తాయి. దీని టర్బైన్ ఇంజన్ దాదాపు 1000 హార్స్‌పవర్‌లను ఉత్పత్తి చేస్తుంది. సూట్ నియంత్రణ జవాన్ చేతిలో ఉంది. దీనిని ధరించడం ద్వారా, ఒక సైనికుడు 10 నుండి 15 మీటర్ల ఎత్తు వరకు ఎగరగలడు. ఈ సూట్ సాయంతో సరిహద్దు వెంబడి సున్నిత ప్రాంతాలు, పర్వతాలు, అడవుల్లో జవాన్లు సులువుగా నిఘా కార్యకలాపాలు నిర్వహించవచ్చు. భవిష్యత్తులో వీటి సామర్థ్యాన్ని కూడా అభివృద్ధి చేయవచ్చు. దాదాపు 48 జెట్ ప్యాక్ సూట్లను కొనుగోలు చేసేందుకు భారత సైన్యం టెండర్ ప్రక్రియను ప్రారంభించింది. ఉత్తర భారతదేశంలోని చైనా సరిహద్దు వెంబడి మోహరించిన సిబ్బందికి సూట్‌ను అప్పగించే అవకాశం ఉంది. బెంగళూరులో జరుగుతున్న ఏరో ఇండియా షోలోని ఇండియా పెవిలియన్‌లో జెట్‌ప్యాక్ సూట్ ధరించిన సైనికుడి నమూనాను ప్రదర్శించారు. %ఖఖ% కంపెనీ గ్రావిటీ ఇండస్ట్రీస్ ప్రపంచంలోని ఏకైక కంపెనీ జెట్ ప్యాక్ సూట్‌లను తయారు చేస్తుంది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సైన్యాలకు సరఫరా చేస్తుంది. కంపెనీ వ్యవస్థాపకుడు రిచర్డ్ బ్రౌనింగ్ 2016లో ఈ సూట్‌ను రూపొందించారు.

## తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్

### మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** సీఎం కేసీఆర్ మోసపూరిత హామీ లతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణను లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో గడీల పాలన సాగుతోందని, పనికిరాదని తెలిసినా కాళేశ్వరం కట్టి వేల కోట్లు దండు కున్నారని సీఎం కేసీఆర్ పై మండిపడ్డారు. భూములన్నీ కేసీఆర్ కుటుంబసభ్యుల సొంతం అవుతున్నాయని తెలంగాణ వచ్చాక రాష్ట్రం బంగారుమయం కాకపోగా.. కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారం



అయ్యిందన్నారు. రోజులు ఎప్పుడు ఒకేలా ఉండవని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేస్తుందని.. బీఆర్ఎస్?ను ఇంటికి పంపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర చూస్తుంటే ఆనాటి వైఎస్ యాత్ర గుర్తొస్తుందని చెప్పారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కసిగా ఉన్నారని మాజీ ఎంపీ మల్లురవి అన్నారు. రేవంత్ పాదయాత్ర చూస్తుంటే ఆ విషయం స్పష్టంగా అర్థమవుతోంద న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ రైతు డిక్లరేషన్?ను అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రూ.500కే పేదలకు గ్యాస్ అందిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 100 సీట్లు గెలుచుకుంటుందని మల్లురవి ధీమా వ్యక్తం చేశారు.

## భద్రాద్రి ఇవోగా రమాదేవి బాధ్యతలు

**భద్రాచలం,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** భద్రాద్రి ఆలయ ఇంఛార్జ్ ఈవోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు భద్రాద్రి రామయ్యను ఆమె దర్శించుకున్నారు. ఆలయం వద్దకు వచ్చిన నూతన ఈవోకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ప్రధాన ఆలయంలోని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మి తాయారు అమ్మవారి ఉపాలయంలో వేద పండితులు అందించిన వేద ఆశీర్వాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ ఇవోగా బాధ్యతలు స్వీకరించారు.

## దండుమల్కాపురం వద్ద రోడ్డు ప్రమాదం

### ఆటోను ఢీకొన్న బస్సు...నలుగురు మృత్యువాత

**యాదాద్రిభువనగిరి,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని దండు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ వద్ద వేగంగా దూసుకొచ్చిన ప్రైవేటుబస్సు ఓ ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడి కక్కడే మృతిచెందారు.



మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. తేజ ఫుడ్ ఇండస్ట్రి కూలీలతో వెళ్తున్న ఆటోను, అదే సంస్థకు చెందిన బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని అంటున్నారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో హాస్పిటల్ కు తరలిస్తుండగా నలుగురు మహిళలు మృతి చెందారు. మృతులు చౌటుప్పల్ మండలం దేవులమ్మ నాగారం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో శిరీష, ధనలక్ష్మి, నాగలక్ష్మి, అనసూయ ఉన్నట్టు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.

## ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్,ఫిబ్రవరి16(ప్రజా మంటలు) :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో తెలంగాణ టీవీ, డిజిటల్ మీడియా టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పాటను మంత్రి విడుదల చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం తలసాని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన గొప్పనేత సీఎం కేసీఆర్ అని అన్నారు. చలనచిత్ర, టీవీ పరిశ్రమల్లో లక్షలాది మంది జీవనం పొందుతున్నారని అన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో వివిధ భాషలకు చెందిన కళాకారులకు అనేక అవకాశాలు లభిస్తున్నట్లు చెప్పారు. ఒకప్పుడు చలనచిత్ర పరిశ్రమ అంటే చెన్నై పేరు గుర్తొచ్చేది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇది మనకెంతో గర్వకారణం. ఇటీవలే కాలంలో ప్రజలు టీవీ సీరియల్స్ పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారు. చలనచిత్ర పరిశ్రమ, టీవీ ఫెడరేషన్‌లోని ఆర్టిస్టులు, టెక్నీషియన్స్‌లలో అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద పెండ్లికి ఆర్థిక సహాయం, ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందించడం జరుగుతుంది. పరిశ్రమలోని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది. రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం' అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

## 18న బుగ్గారంకు ప్రొ. కోదండరాం రాక

### మహాశివరాత్రి పర్వదినాన శ్రీ సాంబశివ నాగేశ్వరాలయ దర్శనం

**బుగ్గారం ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):** మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల రథసారథి, తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. యం. కోదండరాం ఈనెల 18 శనివారం



బుగ్గారం రానున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుగ్గారం గ్రామ పరిసరాలలోని సాంబుని గుట్ట వద్ద కొలువై ఉన్న సంతానాయుక్త శ్రీ సాంబశివ నాగేశ్వరాలయాన్ని ఆయన దర్శించుకోనున్నారు. అనంతరం మహాశివరాత్రి జాతర ఉత్సవాలలో భాగాంగా ప్రముఖ కళాకారులు నక్క రాజు బృందంతో నిర్వహిస్తున్న 24గంటల నిర్విరామ గాన స్వరాభిశేకాన్ని కోదండరాం తిలకించనున్నారు. టీజేఎస్ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ రామగిరి సంతోష్, జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు అళ్ళెంకి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక కమలాకర్ తదితర నేతలు ప్రొ. కోదండరాం వెంట స్వామివారిని దర్శించుకోనున్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా వారి కార్యాలయంలో రూ. 5 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. పెన్షనర్స్ భవనములో



ఆడిటోరియం నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు చేయటం జరిగింది అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మొత్తం లో పెన్షన్ లు ఇస్తున్నాం. వైద్య పరంగా ఏ అవసరం ఉన్న అందరికీ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటానని, మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగ రాజం, ప్రధాన కార్యదర్శి రవీందర్, కౌన్సిలర్ లు కూసరి అనిల్, ముస్కు నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి హాజరైన కాసాని విజయ్ కుమార్

**బచ్చన్నపేట ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మంద ప్రియాంక అమరేందర్ పెళ్లికి హాజరైన కాంగ్రెస్ స్టేట్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కాసాని విజయ్ కుమార్.



బచ్చన్నపేట మండల కేంద్రంలో తల్లి చనిపోయి తండ్రికి పక్షవాతం తో కొన్నేళ్లుగా బాధపడుతున్న అమ్మాయికి అన్నగా అండగా నిలిచి అడిగిన వెంటనే బంగారు ఉంగరాన్ని తమ వంతు సహకారంగా బహుమతిగా అందించారు. విజయ్ కుమార్ కు అమ్మాయి తండ్రి మంద యాదగిరి కృతజ్ఞతలు తెలపగా ఆశిష్, కుమార్ పాల్గొన్నారు.

## మాజీ వాయుసేవ ఉద్యోగి నరసింహారావుకు శివాజీ సేవ పురస్కారం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఛత్రపతి శివాజీ సేవ పురస్కారం – 2023 కు మాజీ వాయుసేన ఉద్యోగి రాజా నరసింహారావు ఎంపికయ్యారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని కుత్బుల్లాపూర్ కు చెందిన భాగ్య నగర్ శివాజీ సేవా సమితి నిర్వాహకులు ఆజాది కా అమృత్ మహోత్సవం నేపధ్యంలో ఈనెల 19న 75 మంది భారత రక్షణ దళాలకు చెందిన మాజీ సైనిక ఉద్యోగులను సన్మానించాలని నిర్ణయించారు. రాజా నరసింహారావు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుల కుటుంబంలో జన్మించి, చిన్నప్పటినుంచే సమాజ సేవ చేయాలనే తపనతో దేశ రక్షణ విభాగంలో భారతీయ వాయుసేనలో 15 ఏండ్లు సేవ చేశారని



నిర్వాహకులు తెలిపారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆడిట్ విభాగంలో 26 ఏండ్లు తన సేవలు అందించి, రిటైర్మెంట్ అయ్యారని, ప్రస్తుతం పలు రకాలుగా సామాజిక సేవ చేస్తున్న ఎయిర్ వెటరన్ రాజా నరసింహారావు ను సత్కరించాలని నిర్ణయించామని స్థానిక బీజేపీ నాయకులు, సంస్థ అధ్యక్షులు నందనం దివాకర్, జనరల్ సెక్రటరీ కృపాకర్ లు తెలిపారు.

## 18న ఆర్య సమాజ్ లో రుద్రయాగం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఈనెల 18న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ వారాసిగూడ మేడిబావి ఆర్య సమాజ్ లో జయరాజ్ ఆర్య, బసంత రాణి దంపతుల పౌరోహిత్యమున రుద్రయాగం నిర్వహిస్తున్నట్లు ఆర్యసమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.రవీందర్ తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడ నిర్వహించే రుద్రయాగం శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని, యాగంలో పాల్గొను దంపతులకు ఆర్యసమాజ్ తరపున యజ్ఞ సామాగ్రి, నెయ్యి, పాత్రలు ఉచితంగా సమకూర్చుతారని తెలిపారు. యాగంలో పాల్గొను దంపతులు 90300 98753, 98490 08535 నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాగంలో పాల్గొనడం ద్వారా దుష్ట శక్తులు తొలగి శివానుగ్రహం కలుగుతుందని, భక్తులు ఎండు ద్రాక్ష, బాదం, కొబ్బరి, ఖర్జూర, కాజు యజ్ఞం లో సమర్పించుకోవచ్చన్నారు.

## స్థానికేతరుడైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

# మోసపోయిన జనగామ ప్రజలు

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** స్థానికేతరుడైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి చేతిలో జనగామ ప్రజలు మోసపోయారని జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎలక్షన్లలో జనగామ ఎమ్మెల్యేగా జనగామ బిడ్డని ఎన్నుకోవాలని అన్నారు.మద్యం మత్తులో విద్యకు ఉపాధికి ఉద్యోగాలకు తెలంగాణ యువకులు దూరమవుతున్నారని అన్నారు.బాలికల పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు లేని తాగడానికి నీరులేని కూర్చోవడానికి బల్లలు లేని చదువుకోడానికి పుస్తకాలు లేని విద్యావ్యవస్థను బంగారు తెలంగాణ చూస్తున్నామని అన్నారు. బంగారు తెలంగాణలో బాగుపడ్డది ఐదుగురు కల్వకుంట్ల కుటుంబ సభ్యులు మాత్రమే అని అన్నారు. స్థానికేతరుడైన ఎమ్మెల్యే జనగామ భూములను దోచుకుంటున్నారని, భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతులకు ప్రతి సంవత్సరం పిఎం కిసాన్ యోజన కింద 6000 రూపాయలతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాలలో పంట నష్ట బీమాను అమలు పరుస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో పంట నష్ట బీమా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, నరేంద్ర మోడీ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు ఎరువుల సబ్సిడీ కోసం ప్రతి ఎకరాకు 15 వేల రూపాయలు అందిస్తుందని అన్నారు. మద్దతు ధర ఇచ్చి ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 2 లక్షల ఇండ్ల నిర్మాణం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధులు ఇస్తే కెసిఆర్ దారి మళ్లించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్ కార్డు నుంచి ప్రతి పేద వ్యక్తికి రూ. 5 లక్షల ఆరోగ్య ఖర్చుల కోసం తీసుకువచ్చిన



సంక్షేమ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నది బిఆర్ఎస్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ ముక్కెర కరుణాకర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు రమేష్, మేక వెంకటేష్, మాజీ గ్రామ సర్పంచ్ కనకయ్య, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, ప్రధాన కార్యదర్శి గద్దరాజు, సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ నాగయ్య కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంటి వెలుగు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా ఈరోజు బీర్ పూర్ మండల తాళ్ళ ధర్మారం గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కంటి వెలుగు సరళిని పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. కంటి వెలుగు కేంద్రంలో ప్రజలతో మాట్లాడి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రంలో అన్ని ఔషధాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా వైద్య అధికారి శ్రీధర్ తో ఫోన్ లో తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా ముందు చూపుతో రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా కంటిచూపుతో బాధపడకూడదు అనే సదుద్దేశంతో గ్రామ గ్రామాన గడప గడపన ప్రతి వ్యక్తికి కంటి పరీక్ష చేపించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేస్తూ తప్పనిసరి అయితే ఆపరేషన్లు కూడా ప్రభుత్వం ఖర్చుతో చేపించడం జరుగుతుంది అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టినటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పల రాంచందర్ రావు,జిల్లా రైతు బంధు సమితి సభ్యులు



కోలుముల రమణ,మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సర్పంచుల ఫోరం మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ముక్క శంకర్, మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు, యూత్ నాయకులు సదాల అశోక్, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఓ కోవర్ట్

- ఎర్రబెల్లి గురించి మాట్లాడే అర్హత లేదు

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా భా.రా.స. అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన జనగామ మండలం యశ్వంతపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లా డుతూ.... టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిచ్చివాడిలా మాట్లాడు తున్నారని, పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. రేవంత్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, కాంగ్రెస్ వాళ్ళ హయాంలో ఎం అభివృద్ధి చేయలేదని ఈర్ష్య తో అలా మాట్లాడుతున్నారని, బారాస అధినేత కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుందని, అనేక సంక్షేమ పథకాలు పెట్టి తెలంగాణను దేశంలో మొదటి స్థానంలోకి తీసుకెళ్తుంటే దాన్ని జీర్ణించుకోలేని రేవంత్ రెడ్డి,టీడీపీ నుండి కాంగ్రెస్ లోకి వెళ్లి కోవర్టుగా తయారై చంద్రబాబు డైరెక్షన్లో కోట్లు ఇచ్చి పీసీసీ కావడం జరిగిందని, పీసీసీ రేవంత్ రెడ్డిని అంటరానివాడిగా చూస్తున్నారని,చెల్లని రూపాయి రేవంత్ రెడ్డి అని అన్నారు. దయాకర్ రావు ని తిట్టే అర్హత రేవంత్



రెడ్డికి లేదని చంచల్ గూడా జైల్లో ఉండి చిప్పకూడు తిన్న రేవంత్ కు దయాకర్ రావు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

# ఐదురుగు కార్పొరేటర్లు గెలిచి, ఏం చేస్తున్నారు...?

- హామీలకే పరిమితమైన సికింద్రాబాద్ ఎమ్మెల్యే
- బీజేపీ కార్నర్ మీటింగ్ లో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి


**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఎమ్మెల్యే, డిప్యూటి స్పీకర్ పద్మారావుగౌడ్ కేవలం హామీలకే పరిమితమయ్యారని, ఐదురుగు కార్పొరేటర్ లు టీఆర్ఎస్ నుంచి గెలిచినప్పటికీ ప్రజలకు ఏమీ ప్రయోజనం లేకుండా పోయిందని సిటీ మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్ అడ్డగుట్ట లో నిర్వహించిన ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడుతూ..టీఆర్ఎస్ నాయకులు కేవలం పైరవీలకు, అవినీతి చేయడం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అటు రాష్ట్రంలో కేసీఆర్ తన కొడుకు, అల్లుడు, కూతురు తో కుటుంబపాలన సాగిస్తుంటే, మరోవైపు సికింద్రాబాద్ లో డిప్యూటి స్పీకర్ పద్మారావు గౌడ్ తన నలుగురు కుమారులతో తానేమీ తీసిపోనట్లు వారితో ప్రజలకు ప్రభుత్వ సాయం చెక్కులను , ఫించన్లను పంపిణీ చేయిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 11 వేల కార్నర్ మీటింగ్ లు పెడుతున్న బీజేపీ ప్రజలకు తాము ఉన్నామని భరోసా ఇస్తుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీఆర్ఎస్ పీడ విరగడ అవుతుందని, బీజేపీ గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ మేకల సారంగపాణి, డివిజన్ ప్రెసిడెంట్ అంబాల మహేశ్, శక్తి కేంద్ర జిల్లా కిసాన్ మోర్చా



ప్రెసిడెంట్ కన్నాభిరామ్, స్పోక్ పరన్ శారద మల్లేశ్, నాయకులు రమేశ్, ఏ. శంకర్, అనిల్ కుమార్, శ్రవణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి శుభాకాంక్షలు తెల్పిన బిఆర్ఎస్ నాయకులు

**హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** శాసమండలి విప్ గా నియమితులైన శుభసందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో



హుజురాబాద్ బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యువనేత కి కీలక పదవి రావడం పట్ల సంతోషం వ్యక్త పరచడం జరిగింది. యువనేత పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని కలిసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నందగిరి మహేందర్ రెడ్డి, పంజాల సతీష్, టేకుల శ్రావణ్, బండ నవీన్, చౌడమల్ల రోహిత్ తదితులున్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్ర శేఖర్ రావు జన్మదినం సందర్భంగా యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహిళా చెస్ చాంపియన్షిప్ కార్యక్రమంలో భాగంగా విజేతలకు జగిత్యాల పట్టణ దేవిశ్రీ గార్డెన్స్ లో



బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, లైబ్రరీ చైర్మన్ డా. చంద్ర శేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంఛార్జి కమిషనర్ గోలి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా. నరేష్, కౌన్సిలర్ లు పాంబాల రామ్ కుమార్, క్యాదాసు నవీన్, చుక్క నవీన్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ సుధాకర్, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గట్టుమల్లిఖార్జున స్వామి ఆలయాన్ని సందర్శించిన సిపి ఏ.వి. రంగనాథ్

**వేలేరు ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టుమల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గురువారం సాయంత్రం



వరంగల్ సిపి ఏ వి రంగనాథ్ సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గట్టుమల్లిఖార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి భక్తుల సౌకర్యార్థం, భద్రతా ఏర్పాట్లకు పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో జెడ్పిటీసి చాడ సరిత, ధర్మసాగర్ సిఐ ఒంటేరు రమేశ్, ఎస్సై కే నవీన్ కుమార్, ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

**హుజురాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మండలం కాట్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తోగరు భిక్షపతి తండ్రి తోగరు మల్లయ్య గురువారం గుండెపోటుతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన





హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ గెల్లు శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ముత్తారం మహాశివరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ ను ఆహ్వానించిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఏనుగు ముత్యంరెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఏనుగు రామిరెడ్డి, ఏనుగు విజయ ప్రసాద్ రెడ్డి

## బిఆర్ఎస్ జిల్లా పార్టీకార్యాలయ కార్యదర్శిగా డాక్టర్ ఎ.ఆర్. సుల్తాన్ రాజా

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన



సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యులు, డాక్టర్ ఎ.ఆర్. సుల్తాన్ రాజా ని జనగామ జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా సుల్తాన్ రాజా మాట్లాడుతూ.... పార్టీ సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారు. పార్టీ కెసిఆర్ అధ్యక్షతన దేశ ప్రజలకి సేవ చేస్తుందని తెలిపారు. నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు.

## ఘనంగా చండికా అమ్మవారి ప్రతిష్టాపన మహొత్సవం

జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు): రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి ఉష, దయాకర్ రావు ఆధ్వర్యంలో గురువారం పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి



ఆలయంలో శ్రీ చండీకా అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమం ప్రత్యేక యాగశాలలో వేద పండితులు పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్టించారు. కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిసిపి సీతారాం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ని ముత్తారం వెంకటేశ్వర ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు ఆహ్వానం పలికిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

## 9వ వార్డులో కంటి వెలుగు శిబిరం

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని 13వ వార్డులోని కమ్యూనిటీ హాల్ ధర్మ కంచ, 9వ వార్డ్ కమ్యూనిటీ హాల్ గిర్నిగడ్డలో




కంటి వెలుగు శిబిరాలను గురువారం నిర్వహించారు. జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ధర్మకంచ కమ్యూనిటీ హాల్ లోని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కమిషనర్ జె. రజిత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది రాజిరెడ్డి మృతి

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, న్యాయవాదులు, ఉపాధ్యాయుల నివాళి

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** సీనియర్ న్యాయవాది యాళ్ల రాజిరెడ్డి (76) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి రైతు కుటుంబంలో పుట్టి "లా" పట్టా పుచ్చుకొని జగిత్యాలలో లాయర్ గా ప్రాక్టీస్ చేస్తూ ఇక్కడే స్థిరపడ్డారు. రాజిరెడ్డి తన వద్దకు వచ్చిన కక్షి దారుల పక్షాన పోరాడి ఎన్నో కేసుల్లో న్యాయాన్ని గెలిపించారు. గతంలో రాజిరెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పని చేశారు. జగిత్యాల కోర్టులో సుమారు 30 ఏళ్ల పాటు న్యాయవాదిగా కొనసాగిన రాజిరెడ్డి అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమాయ్యారు. రాజకీయాల పట్ల ఆసక్తి కనబర్చిన రాజిరెడ్డి మండల వ్యవస్థ ఏర్పడిన సమయం 1985 లో జగిత్యాల ఎంపిపిగా కాంగ్రెస్ పార్టీనుండి పోటీచేసి పరాజయం చెందారు. మృతుడు రాజిరెడ్డి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఇద్దరు "లా" బ్యాచ్ స్నేహితులు. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్



కుమార్ మరణ వార్త తెలియగానే భౌతిక కాయన్నీ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రాజిరెడ్డి అంత్యక్రియల్లో జీవన్ రెడ్డి పాల్గొన్నారు. రాజిరెడ్డి కి భార్య, ఇద్దరు కుమారులు భరత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు వ్యాపారం చేస్తుండగా, చిన్న కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా పిఆర్టియు జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయ లక్ష్మీ దేవెందర్ రెడ్డి, గిరి నాగభూషణం, కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, నాయకులు బండ శంకర్, కోప్పెర వెంకట్ రెడ్డి, చిట్ల అంజన్న, ప్రభాకర్ రెడ్డి లు నివాలూలర్పించి సంతాపం ప్రకటించారు. జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం ప్రభాకర్, సీనియర్ న్యాయవాదులు ముదుగంటి జనార్దన్ రెడ్డి, రాజన్న, డబ్బు లక్ష్మారెడ్డి, పుప్పాల అశోక్, మల్లేశం గౌడ్, బెత్తెపు లక్ష్మణ్, ఎర్ర నర్సయ్య, బూసారపు శ్రీనివాస్ గౌడ్,చంద్ర శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, జగిత్యాల ఎంఈఓ గాయత్రి, ఉపాధ్యాయ సంఘం నేతలు దేవయ్య, ఆనందరావు, రాజశేఖర్, కొమురయ్య, రాంచంద్రం, జమున,. తదితరులు భౌతిక కాయనికి నివాళు లార్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## రేగుంటలో హనుమాన్ గుడివద్ద పాలాభిషేకం చేసిన హనుమాన్ భక్తులు

**మల్లాపూర్ ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు):** కొండగట్టు అంజన్నకు 600 కోట్లు ప్రకటించిన సీఎం కేసీఆర్ కి నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్సీ కవిత చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అంజన్న భక్తులు ప్రముఖ పుణ్యం క్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఇదివరకే విడుదల చేసిన 100 కోట్లతో పాటు మరో 500 కోట్లు ప్రకటించిన సీఎం కేసీఆర్ నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క చిత్ర పటానికి మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద పాలాభిషేకం చేసిన హనుమాన్ భక్తులు అంజన్న దీక్షా పరులు. హనుమాన్ దీక్షా గురుస్వామి గనవేని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్వయంగా కొండగట్టుకు వచ్చి 600 కోట్లు ప్రకటించి దేశంలోనే హనుమాన్ జయంతి ఎక్కడ గొప్పగా జరుగుతుందంటే కొండగట్టులో జరుగుతుంది అనే విదంగా ఆలయా పరిసరాలు పునర్నిర్మించనుండటం జగిత్యాల జిల్లా ప్రజల హనుమాన్ భక్తుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు కొండగట్టు ఆలయాన్ని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు యాదాద్రి తరహాలో కొండగట్టుని అభివృద్ధి చేయడం ఆధ్యాత్మిక వేత్త కేసీఆర్ కే సాధ్యమని, బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ మరియు బీజేపీ నాయకులు హిందువులమని చెప్పి హిందువుల ఓట్లు రాబట్టుకోవడం మాత్రమే దేవుళ్లను వాడుకుంటున్నారని కాని



కేసీఆర్ అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసి నిజమైన హిందువుగా నిలిచారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భక్తులు చిలివేరి రాము, సామ లకపతి రెడ్డి, సార్ల జితేందర్ రెడ్డి, సార్ల రాజేశం, ముడం పల్లి మహేష్, రాయికంటి నర్సయ్య, తీట్ల రాజేష్, బొల్లారపు మధు, కంటే అన్వేష్, ఖాసీం, తిరుపతి, నవీన్, రాజేందర్, ప్రజలు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో మహా శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**మహాదేవపూర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలోజరిగే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఈవో మహేష్ మాట్లాడుతూ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం 17 నుండి 19 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరగబోతున్నాయి 17 ఉదయం స్వామివారినీ పెండ్లికొడుకును తయారు చేయడంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. 18 న మహాశివరాత్రి స్వామి వారి కళ్యాణం జరుగుతుంది శనివారం శని త్రయోదశి కావడంతో మహాశివరాత్రి రోజు సుమారు లక్ష మంది భక్తులు దేవుని దర్శనం కోసం రావడం జరుగుతుంది అని అంచనా లక్ష మంది భక్తులకు అనుగుణంగా దేవాలయంలో అని ఏర్పాట్లు చేయడం టెంట్లు వేయడం, క్యూలైన్లు కట్టడం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అర్చకులు మరియు సిబ్బంది వాలంటరీలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవడానికి అపాయింట్ చేశామని అన్నారు దేవాలయానికి విద్యుత్ దీపాలు అలంకరణ చేయడం పుష్పాలంకరణ చేయడం కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది గత నాలుగు రోజుల నుండి వివిధ పనులలో పెట్టడం జరిగింది శివరాత్రికి వచ్చే



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఈవో అన్నారు.

## జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్థాయి మహిళా చెస్ పోటీలు

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్థాయి మహిళా చెస్ పోటీలు స్థానిక మినీ స్టేడియం ధర్మకంచలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు 70 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొని ప్రధమ బహుమతి ఆయేషా ఫాతిమా జనగామ, ద్వితీయ బహుమతి కే. శ్రీజ కన్నబోయిన గూడెం, నర్మెట్ట మండలం వారికి సర్టిఫికెట్ మరియు మెమొంటో ప్రధానం జనగామ జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి గోపాలరావు, రవీందర్, వెనకబడ్డ తరగతుల జిల్లా అభివృద్ధి అధికారి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ దర్శకులు కిష్టయ్య, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గంగిశెట్టి మనోజ్ కుమార్, పగడిపాటి సుశీల మంగళంపల్లి రవికుమార్ సంఘ రమాదేవి, కొదురుపాక సంగీతా మాధురి,



భత్తుల మాధవి, గుండా నాగరాజు బండారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## కౌన్సిల్‌లో ముదిరాజ్‌ల కష్టాలపై గొంతెత్తిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

- ముదిరాజ్ నాయకుల అభినందనలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** కాంగ్రెస్ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఇటీవల కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రంలో ముదిరాజ్ లు ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యలపై చాలా బాగా మాట్లాడారని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న ముదిరాజ్ లు ప్రస్తుత ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్యంతోనే వెనకబడి ఉన్నారన్న సంగతిని జీవన్ రెడ్డి తన ప్రసంగంలో చక్కగా వివరించారన్నారు. దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వైఎస్, రాజశేఖర్ రెడ్డి హాయంలో ముదిరాజ్ ల చిరకాల డిమాండ్ అయినటువంటి బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చుతూ జీవో విడుదల చేశారని, కాని ఆ తర్వాత వచ్చిన పాలకులు సదరు జీవో అమలుకు చిత్తశుద్దితో పనిచేయలేదన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే జీవన్ రెడ్డి నేతృత్వంలో ముదిరాజ్ ల దీర్ఘకాలిక




సమస్యలకు మోక్షం లభిస్తుందన్న ఆశాభావాన్ని పొట్లకాయల వెంకటేశ్వర్లు, తెలంగాణ ముదిరాజ్ సంఘ నాయకులు అల్లం దుర్గం సురేశ్, శ్రీనివాసులు, శివ లు వ్యక్తం చేశారు.

## గాంధీలో అరుదైన శస్త్రచికిత్స

### యువతి కడుపులోంచి 7.5 కిలోల ట్యూమర్ తొలగింపు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. వివరాలు ఇవి..ముషీరాబాద్ లోని



ఓ స్క్రాప్ దుకాణంలో పనిచేస్తున్న 19 ఏండ్ల యువతి గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. చికిత్స కై వారం రోజుల క్రితం గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ అయింది. పలు వైద్య పరీక్షలు నిర్వహించిన గైనకాలజీ డిపార్ట్మెంట్ వైద్యులు యువతి కడుపులో ఓ భారీ కణితి (ట్యూమర్ ) ఉన్నట్లు కనుగొన్నారు. ఈ క్రమంలో గురువారం యువతికి శస్త్ర చికిత్స చేసిన వైద్యులు ఆమె కడుపులోంచి 7.5 కిలోల బరువు కలిగిన ట్యూమర్ ను విజయవంతంగా తొలగించినట్లు గైనకాలజీ హెచ్.ఓ.డీ డా. ఎస్. సంగీత తెలిపారు. ఆపరేషన్ చేసి చక్కటి వైద్యం అందించిన గాంధీ గైనకాలజీ వైద్యులకు పేషంట్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మెప్మా అద్వర్యంలో స్ట్రీట్ వెండర్స్‌కి క్యూ ఆర్ కోడ్, యుపిఐ

### లావాదేవీలపై అవగాహన కార్యక్రమం

**హుస్నాబాద్ 16 ఫిబ్రవరి (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణం లో మెప్మా అద్వర్యం లో స్ట్రీట్ వెండర్స్ కి క్యూ అర్ కోడ్, యుపిఐ లావాదేవీల పై బ్యాంక్ వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం. నిన్నటి రోజున ఎస్.బి.ఐ. బ్యాంక్, ఆంధ్ర బ్యాంక్ లలో స్ట్రీట్ వెండర్స్ క్యూ అర్ కోడ్ లు ఇవ్వటం జరిగింది.బుధవారం యు కో బ్యాంక్ లో స్ట్రీట్ వెండర్ల కి క్యూ అర్ కోడ్ లు ఇవ్వటం జరిగినది.ఈ కార్యక్రమం పై మేనేజర్



మనిరావు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉదేశ్యం చిరు వ్యాపారులకు క్యూ ఆర్ కోడ్ , యుపిఐ లు ఉపయోగించి లావాదేవీలు చేసినచో క్యాష్ బ్యాక్ రూపంలో అమౌంట్ తిరిగి రావటం జరుగుతుంది. అలాగే బ్యాంక్ ట్రాన్సక్షన్ మెరుగుపడి మరింతగా రుణాలు ఇవ్వటానికి బ్యాంకర్లు ఎల్లప్పుడూ ముందుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ ముత్యాల రాజు ఆర్.పి. లు పరమేశ్వరి, సుమలత, సరళ, ఆస్మా మరియు స్ట్రీట్ వెండర్స్ పాల్గొన్నారు.

## వడ్డెర బస్తీలో అధ్వాన్నంగా డ్రైనేజీ వ్యవస్థ

### సందర్శించిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ బేగంపేట పాటిగడ్డ లోని వడ్డెరబస్తీలో నెలకొన్న తీవ్రమైన డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కారించాలని మాజీ మంత్రి,బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు సందర్శించిన మర్రి శశిధర్ రెడ్డి అక్కడున్న అధ్వాన్నమైన డ్రైనేజీ దుస్థితిని చూసి వెంటనే



వాటర్ వర్క్స్ డీజీఎం, జనరల్ మేనేజర్ లకు ఫోన్ చేశారు. వెంటనే డ్రైనేజీ మరమ్మతు పనులు నిర్వహించాలని, లేనిపక్షంలో వాటర్ వర్క్స్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు నెమలి ఆనంద్, గౌస్, గోవింద్, శ్రవణ్,మధు, నగేశ్, పద్మ, మురళి, జనార్ధన్, మధుసూదన్, సతీష్, ముజాఫర్, శైలేందర్, సింఘానియా తదితరులు ఉన్నారు.

## అబ్రహ్మకుమారిల మహా శివరాత్రి కార్యక్రమం

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజా మంటలు) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల బ్రహ్మకుమారిస్ విశ్వవిద్యాలయంలో గురువారం ఆధ్యాత్మిక రహస్యం పేరిట ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమాత్మ అవతరణకు గుర్తుగా జెండా ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్త్రీ శక్తి అన్ని రంగాల్లో ముందుండాలని అందుకే తమ సంస్థలో ఎక్కువ మంది మహిళలు సేవలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. తమ సంస్థలో అందర్నీ సమతా భావంతో చూస్తామని అన్నారు. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేశారు. వక్తలు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక రహస్యాన్ని ప్రబోధించిన బ్రహ్మకుమారిస్ భాషణం ఆధ్యాత్మిక రహస్యం



కార్యక్రమం తమను ఎంతగానో ఆకట్టుకున్నదని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, బ్రహ్మకుమారీస్ రాజేశ్వరి, మంజు, టీవీ సూర్యం, తౌటు రామచంద్రం ,బస్ డిపో మేనేజర్ వెంకట నరసప్ప, బ్రహ్మకుమారీస్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ హైదరాబాద్ నగరంలో మాట్లాడిన మాటలను బేవరేజ్ కార్పోరేషన్ చైర్మన్ మాజీ దేవి ప్రసాద్ ఖండించారు. బడ్జెట్ కు, అప్పుకు తేడా తెలియని కేంద్రమంత్రి భారతదేశానికి ఉండడం విషాదం. తెలంగాణ బడ్జెట్ 2014లో 60 లక్షల కోట్లు ఉండగా దాన్ని అప్పుగా చిత్రీకరించి ప్రకటించడం ఆస్యాస్పదంఅని, 2023 బడ్జెట్ 3 లక్షల కోట్లకు పెరగడం కూడా అప్పు అని ప్రకటించడం కనీసం పరిజ్ఞానం లేకపోవడం దురాదృష్టకరమని ఆయన అన్నారు. ఇంకా ఈ ప్రకటనలో ఇటీవల ప్రకటించిన తెలంగాణ బడ్జెట్ అన్ని వర్గాలకు సమ ప్రాతినిధ్యం ఇచ్చిన బడ్జెట్గా అందరూ అభివర్ణిస్తున్నారు, కానీ కేంద్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంతానికి ఏమిచ్చిందో కనీసం ప్రకటన చేయకపోవడం కేంద్రం తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష కాదా?5 ట్రిలియన్ డాలర్ల బడ్జెట్ కు కేంద్రం ఎదుగుతున్నదని నిర్మల



సీతారామ తనకు తాను ప్రశంసించుకోవడం విచిత్రం,గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జాతీయ ప్రత్యామ్నాయం భారతీయ రాష్ట్ర సమితి ద్వారా ఏర్పాటు కాబోతున్నదని భయంతో చేస్తున్న వ్యాఖ్యలుగా భావించాలి బడ్జెట్ లో ఉన్న విషయాలు చెప్పకుండా అప్పుల విషయంలో తెలంగాణ అంకెలు గారడి చేసి చూపించడం విడ్డూరం ఇప్పటికైనా కేంద్రం తెలంగాణ ప్రాంతానికి బడ్జెట్లో ఏం కేటాయింపులు జరిగిందో స్పష్టం చేయాలని దేవీప్రసాద్ డిమాండ్ చేశారు.

## రెమ్యూనరేషన్ పెంచేసిన బాలయ్య?

నందమూరి బాలకృష్ణ ఈమధ్య వరస విజయాలు సాధిస్తున్నారు. మామూలుగా అయితే బాలకృష్ణ పారితోషికం గురించి ఎప్పుడూ చర్చ రాదు, ఉండదు. ఎందుకంటే కొంచెం నిర్మాతలని దృష్టిలో పెట్టుకొని తన పారితోషికం తీసుకుంటూ ఉంటాడు. అయితే ఇప్పుడు చాలామంది నటులు పారితోషికం



పెంచుకుంటూ వెళుతున్నారు. వరస విజయాలతో వున్న బాలకృష్ణ కూడా తన పారితోషికాన్ని కూడా పెంచాడని ఒక టాక్ పరిశ్రమలో నడుస్తోంది. ఇప్పుడు బాలకృష్ణ తన పారితోషికాన్ని 20 కోట్లకు చేసినట్టు భోగట్టా. ఇప్పుడు దర్శకుడు అనిల్ రావిపూడి తో చేస్తున్న సినిమాకి ఇదే పారితోషికాన్ని తీసుకుంటున్నాడు అని కూడా అంటున్నారు. బాలకృష్ణ ఎప్పుడు పడితే అప్పుడే ఎలా అంటే అలా తన పారితోషికాన్ని పెంచే నటుడు కాదు కాబట్టి, కొన్ని సంవత్సరాలకి ఒకసారి పెంచుకుంటూ వెళతాడు. ఇప్పుడు అతని సినిమాలు కూడా 70 కోట్ల వరకు థియేటరికల్ వ్యాపారం చేస్తున్నాయి, అదీ కాకుండా అతని సినిమాలు ఓ.టి.టి, టీవీ చానెల్స్ లో మంచి డిమాండ్ వుంది వాటికీ కూడా బాగా డబ్బులు చేసుకుంటున్నారు నిర్మాతలు కాబట్టి, బాలకృష్ణ తన పారితోషికాన్ని పెంచాడు అని అంటున్నారు. ఇంతకు ముందు సుమారు 15 కోట్లు వరకు తీసుకున్న బాలకృష్ణ ఇకనుండి 20 కోట్లు తీసుకుంటాడు. అతని సినిమాలకి వచ్చిన క్రేజ్, వున్న డిమాండ్ అలాంటిది మరి. నిర్మాతలు కూడా అతనికి ఇవ్వడానికి వున్నారు కూడా. చలన చిత్ర పరిశ్రమలో చాలామంది నటులు ఇప్పుడు సుమారు 100 కోట్లు దాటి, అలాగే కొందరు 20 నుంచి 25 కోట్లు, అలాగే 40 నుంచి 50 కోట్లు కూడా తీసుకుంటున్న వారు వున్నారు. అతని సినిమాలు అఖండ , వీరసింహా రెడ్డి మంచి విజయాలు నమోదు చేసాయి.

## ఇప్పటికీ దుమ్ములేపుతున్న పుష్ప

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్ లో వచ్చిన మూవీ పుష్ప. పుష్ప పార్ట -1 ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎన్నో రికార్డులు బద్దలు కొట్టింది ఈ మూవీ. ఈ ఒక్క సినిమాతో అల్లు అర్జున్ రేంజ్ మరో స్థాయికి చేరింది. పాన్ ఇండియా స్టార్ గా మారాడు.పుష్పలో అల్లు అర్జున్ యాక్టింగ్ థియేటర్లో విజిల్స్ వేయించింది. 2021 లో డిసెంబర్ 17 న పుష్ప థియేటర్లలో విడుదలైంది. అప్పటి నుండి దుమ్ము లేపే కలెక్షన్లు వచ్చాయి. భారీ వసూళ్లతో కొత్త రికార్డులు క్రియేట్ చేసింది అల్లు అర్జున్ - సుకమార్ కాంబోలో వచ్చిన పుష్ప మూవీ. థియేటర్లలో ఎంత పెద్ద హిట్టో అదే జోరును ఓటీటీ వేదికపైనా చూపించింది పుష్ప. ఆ తర్వాత బుల్లితెరపై కూడా తగ్గేదేలే అంటూ మంచి టీఆర్పీ సాధించింది. ఈ సినిమా బుల్లితెరపై రికార్డు స్థాయి రేటింగ్ నమోదు చేసింది.ఈ మూవీకి అప్పట్లో ఏకంగా 22.54 టీఆర్పీ రేటింగ్ రావడం విశేషం. స్టార్ మాలో వచ్చిన ఈ మూవీని ప్రేక్షకులు బాగా ఆదరించారు. ఆ తర్వాత మరోసారి స్టార్ మా పుష్ప సినిమాను టెలికాస్ట్ చేయగా 12.87 టీఆర్పీ వచ్చింది. మూడో సారి 9.59 నాలుగోసారి 4.46 టీఆర్పీ వచ్చింది. పుష్ప సినిమా విడుదలై ఇప్పటికి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచిపోయింది. ఈ మధ్య మరోసారి స్టార్ మా పుష్ప పార్టు-1 టెలికాస్ట్ చేయగా ఈసారి 4.60 టీఆర్పీ రేటింగ్ రావడం విశేషం. ఈ మధ్య కాలంలో వచ్చిన సినిమాల కంటే కూడా పుష్ప టీఆర్పీ రేటింగ్ ఎక్కువ కావడం గమనార్హం. ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప రెండో పార్టు షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా షూటింగ్ ప్రజెంట్ వైజాగ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతుంది. కొన్ని రోజులుగా బన్నీ అక్కడే ఉంటూ షూటింగ్ లో పాల్గొంటున్నాడు. వైజాగ్ లో ప్రధాన షెడ్యూల్ పూర్తి చేసే పనిలో పడింది చిత్ర యూనిట్. వైజాగ్ లో ఉంటున్న అల్లు అర్జున్.. తరచూ ఫ్యాన్స్ మీట్ నిర్వహిస్తున్నారు. ఆ మధ్య అభిమానులతో ఫోటో షూట్ నిర్వహించారు



## ఘనంగా "అంజలీ ఫౌండేషన్" పురస్కార వేడుకలు

- అహుతులను అలరించిన మిమిక్రి, కళాకారుల ఆటాపాటలు
- పురస్కారాలు అందించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 16 ( ప్రజా మంటలు) :** అంజలీ మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్లో జాతీయ పురస్కారాల వేడుకల కార్యక్రమం ఘనంగా జరిగింది. హన్మకొండకు చెందిన అంజలీ మీడియా ఫౌండేషన్ చైర్మన్ కామిశెట్టి రాజు- లతల మార్గనిర్దేశకత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో కళా,సాహిత్య, సాంస్కృతిక, విద్య, పరిపాలన, సామాజిక సేవా, పత్రిక, ఆధ్యాత్మిక రంగాలతో పాటు వివిధ రంగాల్లో విశిష్ట సేవాలాంధించిన ప్రముఖులకు పురస్కారాలు , ఐదుగురికి నంది అవార్డులను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాల వేడుకలకు ముఖ్య అతిథులుగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబూ, కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఆర్ట్స్, సరోగసి మెంబర్ హరి రమాదేవి, ఐజేయు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాడూరి కరుణాకర్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, వరంగల్ ఐజేయు జిల్లా అధ్యక్షులు శ్రీ రాంచంద్రం, సిరిపురం తిరుపతి రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రాపెల్లి కుమార్ లు పాల్గొన్నారు. రాంప్రసాద్ ఆలపించిన ఒగ్గు కథ , చిన్నారుల డ్యాన్స్, భరతనాట్యం,జానపద గాయకుడు గడ్డం రమేష్, జానపద కళాకారులూ మల్లిక్ తేజ, మామిడి మౌనిక, మిమిక్రి ఆర్టిస్ట్ బాబార్, మెజీషియాన్ వేణుమాధవ్ లు చేసిన కార్యక్రమాలు అహుతులను ఎంతగానో ఆకర్శించాయి. అందరి టీవీ, అంజలి ఓటీటీ, బంజారా ఫోక్స్ ఛానెల్ లను శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా తిరుపతి కి చెందిన ఒకరు, ఖమ్మం, నిజామాబాదు, జనగామ, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల, హైదరాబాద్, సిద్దిపేట, వరంగల్, భువనగిరి, యాదాద్రి, మెదక్, కరీంనగర్ తదితర జిల్లాలనుండి వచ్చిన ప్రముఖులకు పూరిస్కారాలు ఆందుకున్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారానికి ఉత్తమ సర్పంచ్, జగిత్యాల మండలం పొలాస 108 శ్రీచక్ర లలితమాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప, హైదరాబాద్ కు చెందిన ఇద్దరు చిన్నారులకు నంది అవార్డులతో





పాటు జాతీయ ఆధ్యాత్మిక రత్న పురస్కారం, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి, జే. సురేందర్ కుమార్ లకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు, సామాజిక సేవా రంగంలో సేవలాందిస్తున్న నమిలకొండ సాకేతా, చింత సుధీర్, తవుటు రామచంద్రం, కటుకం గణేష్ లతో పాటు పలువురికి శ్రీధర్ బాబు పూరస్కారాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ సేవా భావంతో కార్యక్రమాలు కామిశెట్టి రాజు చేయడం అభినందనీయమన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు వివిధ రంగాల్లో సేవలు చేసిన ప్రముఖులకు పూరాస్కారాలు అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్ బాబును అంజలి మీడియా ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంజలి మీడియా సభ్యులు రమేష్ యాదవ్,పసుల రవి కుమార్, రఘువీర్ యాదవ్, దీపిక, జ్యోతి, గంగభవాని, రమేష్, శ్రీనివాస్, కోటగిరి వంశీ, మాజీ ఎంపిపి తాటిపర్తి కర్ణాకర్ రెడ్డి, మొగిళోజి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లాప్ దర్శకులకు మళ్లీ ఛాన్స్

ఫ్లాప్ దర్శకులయినా టాలెంట్ ఉంటే మళ్లీమళ్లీ పిలిచి సినిమాలు కట్టబెడతారు. గతేడాది 'అంటే సుందరానికి' సినిమాతో నానికి ఫ్లాప్ ఇచ్చాడు యంగ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ. దానికి ముందు ఈయన చేసిన మెంటల్ మదిలో, బ్రోచేవారెవురురా సినిమాలు మంచి విజయం సాధించాయి. దాంతో నాని సినిమాతో హ్యాట్రిక్ పక్కా అని అంతా ఫిక్సైపోయారు. అంటే సుందరానికి సినిమాకు టాక్ కూడా బాగానే వచ్చింది కానీ కలెక్షన్స్ దగ్గరికి వచ్చేసరికి సినిమా వెనకబడింది. గతేడాది వచ్చిన ఈ సినిమా ఎక్కడో మిస్ ఫైర్ అయింది. అయినా.. ఓటిటిలో మాత్రం సూపర్ హిట్ అయింది అంటే సుందరానికి. నాని ఫ్యామిలీ ఇమేజ్కు ఈ కథ బాగానే సెట్ అయింది. అందుకే వివేక్ ఆత్రేయపై మరోసారి నమ్మకం పెట్టుకున్నాడు నాని. ఆయనకు మరో ఛాన్సిస్తున్నాడని తెలుస్తుంది. ప్రస్తుతం దసరా సినిమా ప్రమోషన్స్తో పాటు కొత్త దర్శకుడు శౌర్య తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్తో బిజీగా ఉన్నాడు నాని. ఈ సినిమా షూటింగ్ మరో నాలుగు నెలల్లో పూర్తి కానుంది.ఆ తర్వాత మరోసారి వివేక్ ఆత్రేయతోనే సినిమా చేయబోతున్నాడు న్యాచురల్ స్టార్. డివివి దానయ్య నిర్మాణంలో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. వివేక్ మాత్రమే కాదు.. జిల్, రాధే శ్యామ్ లాంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాధాకృష్ణ కుమార్కు యువీ క్రియేషన్స్ వరసగా మూడో ఛాన్స్ ఇస్తున్నారు. ఇక రాధే శ్యామ్ కలెక్షన్ల పరంగా డిజాస్టర్ అయ్యుండొచ్చు కానీ నిర్మాతలు మాత్రం దీనితో సేఫ్ అయ్యారని తెలుస్తుంది. అందుకే రాధాకృష్ణ స్టోరీ టెల్లింగ్పై నమ్మకం ఉంచి యువీ క్రియేషన్స్ వరసగా మూడో అవకాశమిచ్చారు. గోపీచంద్ హీరోగా త్వరలోనే రాధాకృష్ణ సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. ఈ ఛాన్స్ రావడం వెనక ప్రభాస్ హస్తం ఉందని ప్రచారం జరుగుతుంది. మొత్తానికి ఎ÷-లాపిచ్చినా.. దర్శకులపై హీరోలు, నిర్మాతలకు నమ్మకం తగ్గట్లేదు



## మేనల్లుడి కెరీర్పై మెగాస్టార్ దృష్టి?

మెగా ఫ్యామిలీ నుంచి వచ్చి హీరోగా సక్సెస్ అయిన సాయి ధరం తేజ్ ఈమధ్య కెరీర్ లో వెనకపడ్డాడు అన్న మాట వాస్తవమే అని చెప్పొచ్చు. మారుతి దర్శకత్వంలో వచ్చిన ప్రతి రోజు పండగే తర్వాత సోలో బ్రతుకే సో బెటర్ రిపబ్లిక్ రెండు సినిమాలు నిరాశ పరిచాయి. ముఖ్యంగా రిపబ్లిక్ సినిమా టైంలో సాయి ధరం తేజ్ కి యాక్సిడెంట్ కావడం దాదాపు కోమా స్టేజ్ నుంచి బయట పడటం లాంటివి కెరీర్ పై ఎఫెక్ట్ పడేలా చేశాయి. ఇక ప్రస్తుతం సాయి ధరం తేజ్ విరూపాక్ష సినిమా చేస్తున్నాడు. సుకుమార్ అసిస్టెంట్ కార్తీక్ దండు డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా టీజర్ సినిమాపై క్రేజ్ వచ్చేలా చేసింది. సుకుమార్ కథ అందించిన ఈ సినిమా సాయి ధరం తేజ్ కెరీర్ కు చాలా ఇంపార్టెంట్. అందుకే మెగా ఫ్యామిలీ కూడా ఈ సినిమాపై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమా అటు ఇటైతే తేజ్ కెరీర్ రిస్క్ లో పడే ఛాన్స్ ఉంది అందుకే మెగాస్టార్ చిరంజీవి కూడా విరూపాక్ష సినిమా విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. కథ విన్నప్పటి నుంచి చిరు తేజ్ సినిమాపై ఓ కన్ను వేసి ఉంచారని టాక్. సినిమా ఎలా వస్తుంది.. ఎలా తీస్తున్నారు అన్న విషయంపై కూడా చిరు ఫోకస్ చేస్తున్నారట.మేనల్లుడు కెరీర్ రిస్క్ లో పడకుండా తనకు ఈ సినిమా ఎలాగైనా హిట్ పడేలా చేసేందుకు మెగాస్టార్ కృషి చేస్తున్నారట. ఇక ఈ సినిమా తర్వాత ఎలాగు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో వినోదయ సీతం రీమేక్ లో కూడా సాయి ధరం తేజ్ నటిస్తున్నాడని తెలిసిందే. ఇక ఎలాగు ఆ సినిమాలో పవన్ ఉంటాడు కాబట్టి దాని రేంజ్ వేరేలా ఉంటుంది. ఎటొచ్చి విరూపాక్ష సినిమాతోనే హీరోగా సాయి ధరం తేజ్ సోలోగా హిట్ కొట్టాలని చూస్తున్నాడు. యాక్సిడెంట్ తర్వాత ఇదివరకు ఉన్నంత దూకుడుగా కనిపించని సాయి ధరం తేజ్ సినిమాలతో అయినా పూర్వ వైభవం తెచ్చుకుంటాడా లేదా అన్నది చూడాలి. విరూపాక్ష ఓ ప్రయోగాత్మక సినిమా కాబట్టి తప్పకుండా మంచి ఫలితం వస్తుందని భావిస్తున్నారు. సినిమాను ఈ ఏడాది సమ్మర్ రిలీజ్ ఎ÷-లాన్ చేశారు. మళయాళ హీరోయిన్ సంయుక్త మీనన్ ఈ మూవీలో కథానాయికగా నటించింది.



## రజనీకాంత్తో మరోమారు రమ్యకృష్ణ



సూపర్ స్టార్ రజనీకాంత్ అంటే ఇష్టపడని వారుండరు. ఒక్క తమిళనాడే కాదు..రజనీకి దేశ వ్యాప్తంగా అభిమానులు న్నారు. అందుకే తలైవా సినిమాలు అన్ని భాషల్లో సూపర్ హిట్ అవుతాయి. సినిమా రిలీజైందంటే చాలు..థియేటర్లలో పండగ వాతావరణం ఉంటుంది. అయితే 2021లో రజనీకాంత్ నటించిన పెద్దన్న, 2020లోని దర్బార్ సినిమాలు పెద్దగా ఆడలేదు. ఈ రెండు సినిమాలు బాక్సాఫీజ్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ నేపథ్యంలో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేందుకు రజనీకాంత్ జైలర్గా వస్తున్నాడు.యాక్షన్ కామెడీగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న జైలర్ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఇందులో శివరాజ్కుమార్, మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జైలర్ సినిమాలో రమ్యకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు 20 ఏళ్ల తర్వాత రమ్యకృష్ణ రజనీకాంత్తో నటించబోతుంది. ఈ క్రేజీ కాంబినేషన్ మరోసారి వెండితెరపై సందడి చేయబోతుండటంతో జైలర్ సినిమాపై ఫ్యాన్స్ కు మరింత ఆసక్తి పెరిగింది. గతంలో రజనీ..రమ్యకృష్ణ నరసింహా సినిమాలో నటించారు. ఆ సినిమా సంచలన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో మరోసారి వీరిద్దరు కలిసి నటించబోతున్నారు. అయితే జైలర్ లో రమ్యకృష్ణ రోల్ హైలెట్ గా నిలవబోతున్నట్లు తెలుస్తోంది. జైలర్ మూవీలో సౌతిండియాకు చెందిన అన్ని చిత్ర పరిశ్రమల్లోని సీనియర్ నటులు నటిస్తున్నారు. కన్నడ నుంచి శివరాజ్ కుమార్, తమిళనాడు నుంచి రజనీకాంత్, మలయాళం నుంచి మోహన్ లాల్, తెలుగు నుంచి సునీల్ ఇందులో నటిస్తున్నారు. ఇక జైలర్ మూవీలో రజనీకాంత్ కు జోడిగా తమన్నా నటిస్తోంది.

## రీ ఎంట్రీ ఇస్తున్న నటి మీరా జాస్మిన్

నటి మీరా జాస్మిన్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. పేరుకు మలయాళినే అయినా తెలుగుతనం ఉట్టిపడే రూపం తనది. కెరీర్ బిగెనింగ్లో మీరాను చాలా మంది తెలుగు అమ్మాయే అనుకున్నారు. అంతలా తెలుగు వారికి దగ్గరైంది ఈ మలయాళ కుట్టి. 'చాలా బాగుంది' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆ తర్వాత వరుసగా 'గుడుంబా శంకర్', 'భద్రా సినిమాలతో స్టార్ హీరోయిన్ల సరసన చేరింది. ఈ రెండు సినిమాలతో మీరాకు ఎక్కడలేని క్రేజ్ వచ్చింది. దాంతో అవకాశాలు వరుసగా క్యూ కట్టాయి. ఆ అవకాశాలే మీరా కెరీర్ పతనం అవడానికి కారణమయ్యాయి. అవకాశాలు వస్తున్నాయి కదా అని అన్ని సినిమాలను ఒప్పేసుకుంది. తీరా అన్ని పరాజయాలు కాకపోవడంతో క్రమంగా చాన్స్లు తగ్గాయి. ఇక అదే సమయంలో మీరా పెళ్లి చేసుకుని సినిమాలను తగ్గించేసింది. కాగా ఈ మధ్య సోషల్ మీడియాతో తిరిగి మంచి క్రేజ్ తెచ్చుకుంది. హాట్ హాట్ ఫోటోలను షేర్ చేస్తూ యూత్ మతులు పోగొడుతుంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ తెలుగులోకి రీ ఎంట్రీ ఇస్తుంది. 'విమానం' అనే తెలుగు-తమిళ బైలింగ్యువల్ సినిమాతో మీరా టాలీవుడ్లోకి రీ ఎంట్రీ ఇస్తుంది. జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటీవ్ వర్క్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది.చివరగా తెలుగులో మీరా జాస్మిన్ 'మోక్ష' అనే సినిమాలో నటించింది. హర్రర్ బ్యాక్డ్రాప్లో తెరకెక్కిన ఈ సినిమా 2013లో రిలీజైంది. శ్రీకాంత్ వేములపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో దిశా పాండే, నాజర్, రాహుల్ దేవ్ కీలక పాత్రల్లో నటించారు. దాదాపు పదేళ్ల తర్వాత తెలుగులో రీ ఎంట్రీ ఇస్తుండటంతో ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com